## కావలెను

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886



ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...

తెలుగు దినపత్రిక



## కావలెను

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886



సంపుటి : 02 సంచిక :130 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, గురువారం.03.04.2025 పేజీలు :8, వెల : రూ.4


## ఆంధ్రప్రదేశ్ అప్పులోకి వెళ్లిందన్న చంద్రబాబు

అమరావతి, పలనాడు జ్యోతి : ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం, రాష్ట్రానికి కావాల్సిన ఆదాయాన్ని సమీకరించేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తోంది.ఆదాయ వనరుల సమీకరణపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా రుణాలపై ఎక్కువగా ఆధారపడింది.ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన సూపర్ 6 హామీలను అమలు చేయడానికి అవసరమైన నిధులను కూడగట్టుకునే ప్రయత్నాల్లో పడింది.

మూడు స్టాక్స్


వేల కోట్ల రూపాయల విలువ చేసే సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టిన విషయం తెలిసిందే. తాజాగా కూటమి ప్రభుత్వం 5,750 కోట్ల రూపాయలను సమీకరించుకోనుంది. దీనికి అవసరమైన అయిదు స్టాక్స్‌ను రిజర్వ్ బ్యాంక్ వద్ద వేలానికి పెట్టింది. ఇందులో ఒక స్టాక్ విలువ 1,400 కోట్ల రూపాయలు. మరొకటి 1,350 కోట్ల రూపాయల విలువ చేసేది. మిగిలిన మూడు స్టాక్స్ విలువ ఒక్కొక్కటి 1,000 కోట్ల రూపాయలు. 3వ తేదీన అంటే గురువారం నాడు ఈ స్టాక్స్ వేలానికి రానున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ (ఇ-కుబేర్) ద్వారా వేలం పాట సాగుతుంది.

స్టాక్స్

కాంపిటీటివ్, నాన్ కాంపిటీటివ్ బిడ్స్ రూపంలో వాటిని విక్రయిస్తుంది. ఈ స్టాక్స్ కాల వ్యవధి ఒకటి- 16, మరొకటి- 15, మిగిలిన మూడింటివి- 8, 9, 12 సంవత్సరాలు. వ్యక్తులు లేదా సంస్థలు వీటిని కొనుగోలు చేయవచ్చు. నాన్ కాంపిటీటివ్ విధానంలో వాటిని కొనదలిచిన వారు గురువారం ఉదయం 10: 30 నుంచి 11 గంటల మధ్య తమ బిడ్స్‌ను దాఖలు చేయాల్సి ఉంటుందని ఆర్బీఐ తెలిపింది. ఏపీతో పాటు మరి కొన్ని రాష్ట్రాలు తమ స్టాక్స్‌ను రిజర్వ్ బ్యాంక్ వద్ద వేలానికి పెట్టాయి. హిమాచల్ ప్రదేశ్- రూ. 900 కోట్లు, జమ్మూ కాశ్మీర్- రూ. 500 కోట్లు, మేఘాలయా- రూ. 350 కోట్లు, పంజాబ్- రూ. 3,300 కోట్లు, రాజస్థాన్- రూ. 1,000 కోట్ల రూపాయల మేర స్టాక్స్‌ను వేలానికి పెట్టాయి.

లెక్కలు

ఏపీలో ప్రభుత్వం చేసే అప్పుల గురించి రాజకీయంగా ఎప్పుడూ దుమారం రేగుతూనే ఉంటుంది.అయితే మధ్య మధ్యలో అధికార పార్టీలు అధికారిక లెక్కల్ని



అనుకోకుండా బయటపెడుతూనే ఉంటాయి. దీంతో అప్పటివరకూ వారు చెప్పిన లెక్కలు తప్పని తేలిపోతుంటుంది. అలాంటిదే ఓ పరిణామం చోటు చేసుకుంది.గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో జగన్ సర్కార్ 14 లక్షల కోట్ల అప్పు చేసిందంటూ విపక్షంలో ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పదే పదే చెప్పేవారు. కానీ వైసీపీ ప్రభుత్వం మాత్రం తాము గతంలో టీడీపీ చేసిన అప్పు కంటే తక్కువే చేశామని చెప్పేది.

అప్పు వివరాలు

దీంతో జనంలోనూ గందరగోళం నెలకొనేది.అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం గతంలో వైసీపీ సర్కార్ వెళ్లిపోయే నాటికి ఎంత అప్పు ఉంది, తమ ప్రభుత్వం వచ్చాక చేసిన అప్పు వివరాన్ని బయటపెట్టింది.గతంలో టీడీపీ సర్కార్ గద్దె దిగే నాటికి అంటే 2018-19 నాటికి ప్రభుత్వానికి రూ.2,57,509 కోట్లు, కార్పొరేషన్లకు రూ.49 వేల కోట్ల అప్పులు ఉన్నాయని, అలాగే వైసీపీ సర్కార్ గద్దెదిగే నాటికి అంటే 2024 జూన్ 12 నాటికి ప్రభుత్వరంగ సంస్థల అప్పులు రూ.9,74,556 కోట్లు చేసినట్లు తెలిపాయి.

## వక్ఫ్ బిల్లుకు టిడిపి మద్దతు

న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి కిరణ్ రిజిజు లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. దీనిపై చర్చ కొనసాగుతున్నది.. ఈ బిల్లుకు తెలుగుదేశం పార్టీ మద్దతు ప్రకటించింది.. ఆ పార్టీ సభ్యుడు ఎంపీ కృష్ణ ప్రసాద్ టెన్నేటి ఈ బిల్లుపై తమ స్టాండ్ గురించి ప్రస్తావించారు. వక్ఫ్ కు రూ. 1.2 లక్షల కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయని అన్నారు. ఈ ఆస్తులు దుర్వినియోగానికి గురయ్యాయని తెలిపారు ఈ ఆస్తిని ముస్లింల సంక్షేమం కోసం, మహిళల సంక్షేమం కోసం ఉపయోగించాలని తమ పార్టీ కోరుతోందన్నారు. దీనిని మెరుగుపరచాల్సిన అవసరం ఉందని తాము విశ్వసిస్తున్నట్లు తెలిపారు. జేపీసీని డిమాండ్ చేసిన మొదటి పార్టీ తమదే అని లోక్ సభలో స్పష్టం చేశారు. 97 లక్షలకు పైగా కమ్యూనికేషన్లు జరిగాయని




ఆయన అన్నారు. ప్రస్తుతం ఈ బిల్లు 14 సవరణలతో వచ్చిందని.. తమ పార్టీ మూడు సూచనలు ఇచ్చిందన్నారు. ముస్లింల ప్రయోజనాలను కాపాడే మూడు సూచనలను ఆమోదించారన్నారు. తెలుగుదేశం పార్టీ ముస్లింల సంక్షేమం, అభ్యున్నతికి కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డు కూర్పును నిర్ణయించడానికి, నియమాలను రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు స్వేచ్ఛ ఇవ్వాలని తాము కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. తాము వక్ఫ్ సవరణ బిల్లును మద్దతు ఇస్తున్నామని స్పష్టం చేశారు.

## ఎమ్మెల్సీగా నాగబాబు ప్రమాణ స్వీకారం ..

అమరావతి, పలనాడు జ్యోతి : ఇటీవల ఎమ్మెల్సీ లుగా ఎన్నికైన జనసేన నుంచి కొణిదల నాగేంద్ర రావు (నాగబాబు), బీజేపీ నుంచి సీనియర్ నేత సోము వీర్రాజులు నేడు ప్రమాణ స్వీకారం చేశారు. శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు వారితో ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయించారు. వారితో పాటు మరో ముగ్గురు సభ్యులు కూడా ఇవాళ ప్రమాణస్వీకారం చేశారు. ఇందులో టిడిపికి చెందిన కావలి గ్రీష్మ, బీద రవిచంద్ర , బీటీ నాయుడు ఉన్నారు.



## రేపటి వరకు చెట్లు నరకడం ఆపండి. హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, పలనాడు జ్యోతి : కంచ గచ్చిబౌలి భూముల్లో రేపటి వరకు పనులు ఆపాలని ఆదేశించింది హైకోర్టు. నగరంలోని కంచ గచ్చిబౌలి భూములపై వట ఫౌండేషన్, హెచ్సీయూ విద్యార్థులు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై తెలంగాణ హైకోర్టులో వాదనలు కొనసాగాయి. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను 3వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆ భూములలో చెట్లు నరకడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని కోరింది.

కంచ గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని వట ఫౌండేషన్, హెచ్సీయూ విద్యార్థులు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై ఉన్నత న్యాయస్థానంలో వాదనలు కొనసాగాయి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్సీయూ) తరఫున ఎల్. రవిశంకర్ వాదనలు వినిపించారు. “గత ఏడాది జూన్లో రాష్ట్ర ప్రభుత్వం జీవో 54 తీసుకొచ్చింది. ఈ జీవో ప్రకారం 400 ఎకరాల ప్రభుత్వ భూమిని టీజీఐఐసీ కి ఇస్తున్నట్టు పేర్కొన్నారు. ఒకవేళ అది ప్రభుత్వ భూమి అయినా సుప్రీంకోర్టు తీర్పులకు లోబడే ప్రభుత్వాలు పని చేయాల్సి ఉంటుంది. కంచ గచ్చిబౌలి భూముల వద్ద భారీ వాహనాలను ఉపయోగించి చెట్లను కొట్టేసి, భూమిని చదును చేస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అటవీ ప్రాంతాన్ని కొట్టివేయాలంటే నిపుణుల కమిటీని వేయాలి. వన్య ప్రాణులు ఉన్న చోట భూములు చదును చేయాలంటే నిపుణుల కమిటీ పర్యటించాలి. నెల రోజుల పాటు అధ్యయనం చేయాలి. అక్కడ మూడు లేక్స్ ఉన్నాయి. రాక్స్ ఉన్నాయి. ఎన్నో రకాల అరుదైన జంతువులున్నాయి. వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఉంది. అయితే, ఇక్కడ సర్వోన్నత న్యాయస్థానం మార్గదర్శకాలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. కొన్ని రోజులుగా ఈ భూముల దగ్గర ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి” అని కోర్టుకు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్ రెడ్డి తన వాదనలు వినిపిస్తూ, 2004లో ఈ భూమిని ఐఎంజీ ఆకాడమీకి అప్పగించారు. ఒప్పందం ప్రకారం ఐఎంజీ ఈ భూములను వినియోగించలేదు. దీంతో అప్పటి ప్రభుత్వం కేటాయింపును రద్దు చేసింది. ఆ భూముల్లో అటవీ భూమి అని ఎక్కడా లేదు. దీనికి ఆనుకొని ఉన్న




హెచ్సీయూ భూముల్లో భారీ భవనాలు నిర్మించారు. నాలుగు హెలీప్యాడ్లున్నాయి. హైదరాబాద్లోని చాలా ప్రాంతాల్లో పాములు, నెమళ్లు, చెట్లు ఉన్నాయి. పిటిషనర్ల వాదనల ప్రకారం ఆయా ప్రాంతాలను కూడా అటవీ భూములుగా ప్రకటించాల్సి ఉంటుంది. ఈ లెక్కన హైదరాబాద్ మహానగరంలో ఎక్కడా నిర్మాణాలు చేపట్టకూడదు” అని ఏజీ వాదనలు వినిపించారు.

ఇప్పటివరకు ఈ భూమి అటవీ భూమి అని ఒక్క వాదన కూడా లేదు. కంత గచ్చిబౌలి భూములు.. ఆటవీ భూములని ప్రభుత్వం సైతం ఎక్కడా నోటిపై చేయలేదన్నారు. ఇది పూర్తిగా పరిశ్రమలు, ఇతర అవసరాలకు కేటాయించిన స్థలం మాత్రమేనని.. అటవీ భూమి కానే కాదన్నారు. నిజాం కాలం నుంచి ఈ భూమి ఇది బీడు భూమిగానే ఉందని కోర్టుకు తెలిపారు. అయితే, ఈ 400 ఎకరాలు పరిశ్రమల భూమి అని రికార్డుల్లో ఎక్కడైనా ఉందా? అని హైకోర్టు ఏజీని ప్రశ్నించింది. సర్వే నెంబర్ 25 లో ఉన్న ఈ భూములను పలు అవసరాలకు కేటాయిస్తూ వచ్చారని న్యాయస్థానానికి తెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం రేపటి వరకు ఆ భూముల్లో పనులు ఆపాలని ఆదేశిస్తూ.. పిటిషన్పై విచారణను రేపటికి వాయిదా వేసింది.

## ‘అధ్యక్ష ఎన్నిక’పై లోక్సభలో మాటల యుద్ధం – అఖిలేశ్‌కు అమిత్ షా స్ట్రాంగ్ కౌంటర్!

న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై లోక్‌సభలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాడీవేడి చర్చ జరుగుతున్న సమయంలో ఎంపీ అఖిలేష్ యాదవ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మధ్య జరిగిన సంభాషణ సభలో నవ్వులు పూయించింది. ప్రపంచంలో తమదే అతిపెద్ద పార్టీ అని చెప్పుకునే బీజేపీ పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకోలేక పోతోందని అఖిలేశ్ యాదవ్ విమర్శించారు. దీంతో ప్రతిపక్ష సభ్యులు బిగ్గరగా నవ్వారు. వెంటనే అమిత్ షా, అఖిలేశ్ యాదవ్ సహా ఇతర విపక్ష నాయకులకు చురకలు అంటించారు. సభలో ఉన్న ప్రతిపక్ష పార్టీలన్ని తమ అధ్యక్షుడిగా కుటుంబంలోని ఐదుగురి నుంచే ఎన్నుకుంటాయని అన్నారు. కానీ బీజేపీలో ఆ పరిస్థితి లేదని 12 నుంచి 13 కోట్ల మంది కార్యకర్తలు పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటారని అందుకు కొంత సమయం పడుతుందని బదులిచ్చారు. 75 ఏళ్ల పరిమితిని పెంచుకునేందుకే ప్రధాని మోదీ నాగ్‌పుర్ పర్యటనకు వెళ్లారని అని అఖిలేశ్ ప్రశ్నించారు. “ప్రపంచంలో తమదే అతి




పెద్ద పార్టీ అని బీజేపీ తరచూ చెప్పుకుంటూ ఉంటుంది. కానీ పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకోలేక పోతోంది” -అఖిలేశ్ యాదవ్, ఎంపీ

ల్లమా లెక్క వేరు

“అఖిలేశ్ సరదాగా చెప్పారు. నేను ఆ విధంగానే బదులిస్తాను. సభలోని ప్రతిపక్ష పార్టీలన్ని తమ అధ్యక్షులను కుటుంబంలోని ఐదుగురు సభ్యుల నుంచే ఎన్నుకుంటాయి. కానీ బీజేపీలో 12 నుంచి 13 కోట్ల మంది కార్యకర్తలు ఒక ప్రక్రియ ప్రకారం పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ఇందుకు కొంత సమయం పడుతుంది. అఖిలేశ్ తన పార్టీకి ఇంకో 25 ఏళ్లు అధ్యక్షుడిగా ఉన్నా ఎటువంటి ఇబ్బంది ఉండదు.” -అమిత్ షా, కేంద్ర హోంమంత్రి

75 ఏళ్ల పరిమితి పెంచుకునేందుకేనా?

“ఆయన(అమిత్ షా) చెప్పిన దానికి ఒక వ్యాఖ్య జోడించాలని అనుకుంటున్నాను. 75 ఏళ్ల పరిమితిని పెంచుకునేందుకే నాగ్‌పుర్ టూర్‌కు వెళ్లారా అనే చర్చ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో జరుగుతోంది.” -అఖిలేశ్ యాదవ్, ఎంపీ

## పరారీలో కాకాని ...?

అమరావతి, పలనాడు జ్యోతి : మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధ రెడ్డి కోసం పోలీసుల వేట కొనసాగుతోంది. తాజాగా హైదరాబాద్‌లోని కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇంటికి ఏపీ పోలీసులు వెళ్లారు. కాకాణిపై అక్రమ మైనింగ్ కేసుతో పాటు ఎస్సీ ఎస్టీ కేసు కూడా నమోదు అయ్యింది. ఇప్పటికే విచారణకు రావాలంటూ కాకాణికి రెండు సార్లు నోటీసులు ఇచ్చారు. అయినప్పటికీ విచారణకు మాజీ మంత్రి దుమ్మా కొట్టారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని కాకాణి ఇంటికి ఏపీ పోలీసులు వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది.

అక్రమమైనింగ్‌కు సంబంధించి రెండు సార్లు కాకాణికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. నిన్న (మంగళవారం) మాజీ మంత్రి విచారణకు రావాల్సి ఉంది. అయితే నిన్నటి విచారణకు కాకాణి గైర్హాజరయ్యారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో ఉన్నట్లు తెలుసుకున్న ఏపీ పోలీసులు అక్కడకు చేరుకున్నారు. హైదరాబాద్‌లో కాకాణికి మూడు నివాసాలు ఉన్నాయి. ఎస్ఆర్‌నగర్‌లోని నివాసానికి నెల్లూరు జిల్లా కావలి సీఐతో పాటు మనుబోలు ఎస్ఐ, సిబ్బంది వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు నెల్లూరు పోలీసులు కాకాణిని కలుసుకునేందుకు ప్రయత్నించినప్పటికీ ఆయన తప్పించుకుని తిరుగుతున్న పరిస్థితి. ప్రధానంగా పోలీసులు నోటీసులు ఇచ్చేందుకు చూడగా.. ఆయన ఒక దగ్గర ఉండి మరో చోటు చెబుతూ తప్పించుకుని తిరుగుతున్నట్లు తెలుస్తోంది. వివిధ రకాలుగా పోలీసులు ఆయన తప్పుదోపట్టిస్తున్నట్లు సమాచారం.

అయితే ఈరోజు కాకాణి నివాసంలో ఓ ఫంక్షన్ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇక్కడే కాకాణి ఉన్నట్లు భావించిన ఏపీ పోలీసులు.. అక్కడకు చేరుకున్నారు. అయితే కాకాణి అక్కడ లేనట్లు తెలుస్తోంది. దీంతో ఆయన బంధువులకు ఏపీ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఏ సమయానికి విచారణకు రావాలి అన్న అంశాలను అందులో స్పష్టంగా చెప్పారు. ప్రస్తుతం కాకాణి ఇంట్లో ఎంగేజ్మెంట్ ఫంక్షన్ జరుగుతుండగా.. పోలీసు రావడంతో ఫంక్షన్‌లో ఒక్కసారి కలవరం మొదలైంది.

పరారీలో ఉంటూనే అక్రమైనింగ్ కేసు.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ముందస్తు




బెయిల్ కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు మాజీ మంత్రి. ఈ క్రమంలో విచారణకు పిలిచేందుకు పోలీసులు ప్రయత్నించగా.. తాను విచారణకు అందుబాటులోకి వస్తానని.. పోలీసులకు సహకరిస్తానని చెబుతూనూ పలుమార్లు విచారణకు కాకాణి దుమ్మా కొట్టారు. ఆయన మొబైల్ సిగ్నల్ ఆధారంగా కాకాణి ఎక్కడున్నారో తెలుసుకుని అక్కడికెళ్లి నోటీసు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు పోలీసులు. ఆయన ఓ చోట ఉండగా.. ఫోన్ సిగ్నల్స్ మరోచోట చూపిస్తున్నాయి. మొబైల్ సగ్నల్ ఆధారంగా వెళుతున్న పోలీసులకు నిరాశే ఎదురవుతోంది. ఈ నేపథ్యంలో పక్కా సమాచారంతో హైదరాబాద్‌లో ఉన్నట్లు ఏపీ పోలీసులు గుర్తించి వెళ్లి చూడాగా.. అక్కడకు కూడా కాకాణి అందుబాటులోకి రాలేదు. దీంతో ఆయన బంధువులకు ఏపీ పోలీసులు నోటీసులు ఇచ్చారు.

## తిరుమలలో తీసుకోవాల్సిన చర్యలపై సీఎం సమీక్ష

అమరావతి, పలనాడు జ్యోతి : తిరుమల తిరుపతి దేవస్థానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం సచివాయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యాలు మెరుగుపరిచేందుకు గత 9 నెలల కాలంలో తీసుకున్న చర్యలపై టీటీడీ ప్రజెంటేషన్ ఇచ్చింది. పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో భవిష్యత్‌లో చేపట్టే చర్యలపై టీటీడీ పెద్దలతో సీఎం సమీక్ష జరిపారు. టీటీడీ దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా చర్చించారు. బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సమాయాలతో పాటు... సాధారణ రోజుల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వారి అభిప్రాయాలపైనా చర్చకు వచ్చింది.

శ్రీవారి లడ్డూ ప్రసాదం, అన్న



ప్రసాదంలో తీసుకువచ్చిన మార్పులపై నివేదికను సీఎం చంద్రబాబుకు టీటీడీ ఇచ్చింది. గ్యాలరీల్లో సౌకర్యాల పెంపు, మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా మాఢవీధులలో ఏర్పాట్లు, అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం, శ్రీ పద్మావతీ అమ్మవారి దేవాలయం అభివృద్ధి ప్రణాళిక, అమరావతిలోని శ్రీవారి దేవాలయం అభివృద్ధి పనులు వంటి అంశాలపై సమీక్షలో చర్చించినట్లు తెలుస్తోంది. తిరుమల ప్రతిష్ట పెంచడం, తిరుమల క్షేత్రాన్ని భక్తులకు మరింత దగ్గర చేయడం, సులభమైన, సౌకర్యవంతమైన సేవలకు సంబంధించి వివరాలను టీటీడీ అధికారులను అడిగి తెలుసుకున్నారు ముఖ్యమంత్రి. రాష్ట్రం వెలుపల ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న శ్రీవారి ఆలయాల పురోగతిపై సీఎంకు నివేదిక సమర్పించింది టీటీడీ.

# యహీ జమీన్ కబ్జా.. వక్ఫ్ ఆస్తులే టార్గెట్!

## వక్ఫ్ బోర్డుపై లౌకికాస్త్రం రెడీ
## కబ్జాకోరులకే కొత్త సర్వే లాభం
## 58,889 స్థలాలు అన్యాక్రాంతం
## ?4.35 లక్షల కోట్ల ఆస్తులు అదృశ్యం
## కోర్టు బోనులో ?13వేల కోట్ల ఆస్తి
## వ్యతిరేకిస్తున్న ముస్లిం వర్గాలు
## ఫైనల్ చేసేందుకు కేంద్రం సన్నద్ధం
## లోక్సభ నిర్ణయమే తుది తీర్పు

హైదరాబాద్, పలనాడు జ్యోతి : లక్షల కోట్ల విలువ చేసే వక్ఫ్ బోర్డు ఆస్తులపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. సచార్ కమిటీ నివేదిక బూజును దులిపింది. ఈ వక్ఫ్ చట్టం సంప్రోక్షణకు కంకణం కట్టుకుంది. ఈ బిల్లును గత ఏడాది ఆగస్టులో లోక్సభలో ప్రవేశపెట్టారు. కానీ తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావటంతో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన దాదాపు 31 మంది ఎంపీలతో జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)కి పంపారు. జేపీసీ ప్రతిపాదనలతో వక్ఫ్ సవరణ 2024 బిల్లు ఆమోదం కోసం బుధవారం లోక్సభలో ప్రవేశపెడుతోంది. ఈ బిల్లుపై చర్చకు ఎనిమిది గంటల సమయం కేటాయించామని, అవసరమైతే మరింత పొడిగిస్తామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఈ బిల్లుకు ఆమోదం లభిస్తుందో.. లేదో.. అసలు వక్ఫ్ చట్టం సవరణకు దారి తీసిన స్థితి గతులేంటీ? అసలు వక్ఫ్ అంటే ఏంటి? వక్ఫ్ ఆస్తుల మీద వివాదాలు ఏంటి?.. కేంద్రం చెబుతున్న సంస్కరణలు ఏంటి? వ్యతిరేక వర్గాల వాదనలు ఏంటీ? చదివి తెలుసుకుందాం..

వక్ఫ్ అంటే ముస్లిం హితం

ఇస్లాం సంప్రదాయంలో, ముస్లిం సమాజ ప్రయోజనం కోసం చేసే దానం లేదా విరాళాన్ని వక్ఫ్ అంటారు. వక్ఫ్ ఆస్తులన్నీ భగవంతుడికి చెందుతాయి. వీటిని అమ్మడం లేదా సొంత ప్రయోజనాలకు ఉపయోగం నిషేదం. అందుకే వక్ఫ్ భూములను మసీదులు, మదర్సాలు, శ్మశాన వాటికలు, అనాథాశ్రమాల నిర్మాణం కోసం ఉపయోగించారు. 12వ శతాబ్ధంలో మధ్య ఆసియా నుంచి వచ్చిన ఢిల్లీ సుల్తానుల పాలనలో భారతదేశంలో వక్ఫ్ సంప్రదాయానికి బీజం పడింది. ఈ ఆస్తులన్నింటినీ 1995 వక్ఫ్ చట్టం ప్రకారం రాష్ట్ర స్థాయి వక్ఫ్ బోర్డులు నిర్వహించాలి. ఈ బోర్డులో ప్రభుత్వం నియమించే వ్యక్తులు, ముస్లిం ప్రజా ప్రతినిధులు, స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు, ఇస్లామిక్ స్కాలర్లు, వక్ఫ్ ప్రాపర్టీస్ మేనేజర్లు ఉంటారు.

అన్యాక్రాంతానికి అంకురం..

దేశంలో వక్ఫ్ బోర్డులే అతిపెద్ద భూస్వాములని ప్రభుత్వం చెబుతోంది. దేశ వ్యాప్తంగా దాదాపు 8,72,351వక్ఫ్ ఆస్తులున్నాయి. ఇవన్నీ 9,40,000 ఎకరాల్లో ఉన్నాయి. వీటి విలువ ?1.20 లక్షల కోట్లు

ఇక వక్ఫ్ బోర్డుల్లో అవినీతి జాడ్యం మితిమీరింది. ముస్లిం సంఘాలు కూడా అంగీకరిస్తున్నాయి. అనేక మంది వక్ఫ్ బోర్డు సభ్యులు నిబంధనలను ఉల్లంఘించి కబ్జాదారులతో రాజీ పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆస్తుల్లో గణనీయ భాగాన్ని వ్యక్తులు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ సంస్థలు ఆక్రమించాయని ఆరోపణలు కోకొల్లలు.

గుర్తుతెలియని వ్యక్తుల కబ్జాలో

దేశంలో ముస్లింల సామాజిక స్థితిగతులను తెలుసుకునేందుకు 2006లో అప్పటి యూపీఏ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచార్ కమిటీ తన నివేదికలో వక్ఫ్ చట్టంలో సంస్కరణలు అవసరమని సూచించింది. వక్ఫ్ బోర్డుల ఆధీనంలోని ఆస్తులతో పోల్చుకుంటే వాటి మీద బోర్డులకు అందుతున్న ఆదాయం చాలా తక్కువని కమిటీ అభిప్రాయపడింది. వక్ఫ్ బోర్డుల ఆధీనంలోని భూములను సక్రమంగా ఉపయోగించుకుంటే ఏటా లక్షా ఇరవై వేల కోట్ల రూపాయలు ఆదాయం వచ్చేదని అంచనా వేసింది. కానీ కొన్ని అంచనాల మేరకు ప్రస్తుత ఆదాయం ? 200 కోట్లే.




వక్ఫ్ భూములను రక్షించాల్సిన ప్రభుత్వమే అన్యాక్రాంతం చేస్తోందని సచార్ కమిటీ ఆవేదన వ్యక్తం చేసింది.

వివాదాల్లో 13వేల కోట్ల ఆస్తులు..

"గుర్తు తెలియని వ్యక్తుల కబ్జాలో ఉంది" అని అధికారులే రికార్డుల్లో నమోదు చేసిన వందల కొద్దీ ఘటనలను తన నివేదికలో నమోదు చేసింది. సుమారు 58,889 వక్ఫ్ స్థలాలు ప్రస్తుతం అన్యాక్రాంతమైనట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. మరో 13వేల కోట్ల ఆస్తులు కోర్టు వివాదాల్లో చిక్కుకున్నాయి. 4.35 లక్షల ఆస్తుల గురించి సమాచారం లేదు. సచార్ కమిటీ సూచనలను కూడా సవరణ బిల్లులో పరిగణనలోకి తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం గతంలోనే చెప్పింది. ఈ ఆస్తులను ముస్లింలలో ఉన్నత వర్గాలు నిర్వహిస్తున్నాయని, అందుకే వక్ఫ్ చట్టానికి సవరణలు అవసరమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు చెప్పారు.

వివాదం ఎందుకు?

రెండేళ్లలో దేశంలోని వివిధ హైకోర్టుల్లో వక్ఫ్ ఆస్తులపై దాదాపు 120 పిటిషన్లు దాఖలయ్యాయి. దీంతో ఈ చట్టంలో సవరణలు ప్రతిపాదించారు. వక్ఫ్ చట్టానికి చేస్తున్న మార్పులపై అనేకమంది ముస్లింలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇందులో తీవ్ర వివాదాస్పదమైన అంశం ఏంటంటే వక్ఫ్ ఆస్తుల యాజమాన్యం గురించిన నిబంధనలు. ఇది బోర్డుల ఆధీనంలోని చారిత్రక మసీదులు, దర్గాలు, శ్మశాన వాటికల మీద ప్రభావం చూపుతుందని ఆందోళన చెందుతున్నారు. వక్ఫ్ ఆస్తులు కొన్ని తరాలుగా ముస్లింల స్వాధీనంలోనే ఉన్నాయి. వాటిని వారే ఉపయోగించుకుంటున్నారు. ఈ ఆస్తుల్లో చాలా వరకు కొన్ని దశాబ్దాల కిందటివి కావడంతో వాటికి సంబంధించిన పత్రాలు అందుబాటులో లేవు. మరి కొన్నింటిని నోటి మాటగా దానం ఇచ్చారు. దీంతో చట్టపరమైన పత్రాలు అందుబాటులో లేవు. పత్రాలు లేని ఆస్తులను వక్ఫ్ బై యూజర్ ( వినియోగించుకుంటున్న వ్యక్తి) కేటగిరీ కిందకు వస్తాయని 1954 వక్ఫ్ చట్టం గుర్తించింది. ప్రస్తుత సవరణ బిల్లులో ఈ నిబంధనను తొలగిస్తున్నారు. దీంతో ఈ ఆస్తులు ఏమవుతాయనేది అగమ్యగోచరంగా మారింది.

సవరణ ప్రతిపాదనలు.. అసదుద్దీన్ ఏమంటున్నారు..

వక్ఫ్ చట్ట సవరణ బిల్లులో ఇతర మార్పులతో పాటు వక్ఫ్ ఆస్తులను బోర్డు తప్పనిసరిగా జిల్లా కలెక్టర్ల వద్ద రిజిస్టర్ చేయించాలి. వక్ఫ్ చెబుతున్న ఆస్తి వక్ఫ్దేనా కాదా అనే విషయాన్ని కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిస్తారు. ఈ సవరణతో వక్ఫ్ బోర్డు అధికారాలు తగ్గిపోతాయని విమర్శకులు అంటున్నారు. ముస్లింల నుంచి భూములను లాక్కునేందుకే ఇలాంటి మార్పులు చేస్తున్నారని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆరోపిస్తున్నారు. వక్ఫ్ చట్టంలో మార్పుల్లో మరో ప్రతిపాదన ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఒక సర్వే కమిషనర్ను నియమించాలి. ఆయన వక్ఫ్ ఆస్తులను గుర్తిస్తారు. అలాగే వాటి గురించి ఒక జాబితా సిద్ధం చేస్తారు. ఆ జాబితాను రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తారు. దీనిపై ప్రభుత్వం తప్పనిసరిగా చట్టపరమైన నోటిఫికేషన్ ఇస్తుంది. జాబితాలో ఆస్తుల గురించి ఎవరూ ఏడాది పాటు సవాలు చేయకపోతే అది వక్ఫ్ బోర్డుకు చెందుతుంది. కొన్ని మార్పుల వల్ల ప్రస్తుత వక్ఫ్ ఆస్తులను అవి వక్ఫ్ ఆస్తులే అని మరోసారి నిరూపించాలి. అనేకమంది వక్ఫ్ ఆస్తుల్ని ఆక్రమించుకున్నారు. చట్ట సవరణ వల్ల వాళ్లు ఆ ఆస్తి తమదే అని నిరూపించుకునేందుకు వీరికి ఒక ఛాన్స్ లభిస్తుంది" అని ఒవైసీ వాదిస్తున్నారు.

# మళ్లీ మస్కే నంబర్ వన్- ఆసియాలో ముకేశ్ అంబానీ టాప్- ఎక్కువ మంది బిలియనీర్లు ఉన్న దేశాలివే!



న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : ఫోర్బ్స్ సంపన్నుల జాబితా-2025లో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి అగ్రస్థానం దక్కించుకున్నారు. రూ.28.3 లక్షల కోట్ల నికర విలువతో మస్క్ తొలిస్థానంలో నిలిచారు. టెస్లా, స్పేస్ఎక్స్, ఎక్స్ వంటి దిగ్గజ సంస్థల అధినేత ఎలాన్ మస్క్ సంపద గతేడాదితో పోలిస్తే రూ.12 లక్షల కోట్ల పైగా పెరిగింది. మస్క్ తర్వాత రూ.17.9 లక్షల కోట్ల సంపదతో ఫేస్బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్బర్గ్ రెండో స్థానంలో నిలిచాడు. రూ.17.8 లక్షల కోట్ల నికర విలువతో అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ మూడో స్థానం దక్కించుకున్నారు.

నెం-1 అంబానీ

ఫోర్బ్స్ సంపన్నుల జాబితాలో భారత్ తరపున ప్రముఖ వ్యాపారవేత్త ముకేశ్ అంబానీ రూ.7.6 లక్షల కోట్ల సంపదతో 18వ స్థానంలో ఉన్నారు. ఆసియాలో అత్యంత సంపన్నుడిగా కొనసాగుతున్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ రూ.4.6 లక్షల కోట్ల సంపదతో ఈ జాబితాలో 28వ స్థానం దక్కించుకున్నారు.

చైనాకు చెందిన జాంగ్ యిమింగ్ రూ.5.4 లక్షల కోట్ల సంపదతో ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో 23వ స్థానం దక్కించుకున్నారు. అదే దేశానికి చెందిన జాంగ్ షాన్షాన్ రూ.4.7 లక్షల కోట్ల సంపదతో 26వ స్థానంలో ఉన్నారు. ప్రస్తుతం అమెరికాలో 902 మంది, చైనాలో 516 మంది, భారత్లో 205 మంది బిలియనీర్లు ఉన్నట్లు ఫోర్బ్స్ వెల్లడించింది. ఈ సారి ఫోర్బ్స్ జాబితాలో కొత్తగా 288 మంది బిలియనీర్ల పేర్లు చేరినట్లు తెలిపింది.

టాప్ 10 బిలియనీర్ దేశాలు ఇవే:

అమెరికా

మొత్తం బిలియనీర్లు: 902 (గత సంవత్సరం నుంచి 813 మంది పెరిగారు)

మొత్తం నికర విలువ: 6.8 ట్రిలియన్ డాలర్లు

చైనా

మొత్తం బిలియనీర్లు: 450 (గత సంవత్సరం నుంచి 406 మంది పెరిగారు)

మొత్తం నికర విలువ: 1.7 ట్రిలియన్ డాలర్లు

భారత్

మొత్తం బిలియనీర్లు: 205 (గత సంవత్సరం నుంచి 200 మంది పెరిగారు)

మొత్తం నికర విలువ: 941 బిలియన్ డాలర్లు

జర్మనీ

మొత్తం బిలియనీర్లు: 171 (గత సంవత్సరం నుంచి 132 మంది పెరిగారు)

మొత్తం నికర విలువ: 793 బిలియన్ డాలర్లు

రష్యా

మొత్తం బిలియనీర్లు: 140 (గత సంవత్సరం నుంచి 120 మంది పెరిగారు)

మొత్తం నికర విలువ: 580 బిలియన్ డాలర్లు

కెనడా

మొత్తం బిలియనీర్లు: 76 (గత సంవత్సరం నుంచి 67 మంది పెరిగారు)

మొత్తం నికర విలువ: 359 బిలియన్ డాలర్లు

ఇటలీ

మొత్తం బిలియనీర్లు: 74 (గత సంవత్సరం నుంచి 73 మంది పెరిగారు)

మొత్తం నికర విలువ: 339 బిలియన్ డాలర్లు

హాంకాంగ్

మొత్తం బిలియనీర్లు: 66 (గత సంవత్సరం నుంచి 67 మంది తగ్గారు)

మొత్తం నికర విలువ: 335 బిలియన్ డాలర్లు

బ్రెజిల్

మొత్తం బిలియనీర్లు: 56 (గత సంవత్సరం నుంచి 69 మంది తగ్గారు)

మొత్తం నికర విలువ: 212 బిలియన్ డాలర్లు

యునైటెడ్ కింగ్డమ్

మొత్తం బిలియనీర్లు: 55 (గత సంవత్సరం కూడా ఇంతమందే ఉన్నారు)

మొత్తం నికర విలువ: 238 బిలియన్ డాలర్లు

# సమస్యలకు నిలయాలుగా మార్కెట్ యార్డులు - పంటను దాచుకునేందుకు అన్నదాతల అగచాట్లు

అమరావతి, పలనాడు జ్యోతి : గత ప్రభుత్వ తీరు వల్ల రైతులకు అండగా ఉండాల్సిన వ్యవసాయ మార్కెట్ యార్డులు సమస్యలకు నిలయాలుగా మారాయి. రైతులు పంటను దాచుకునేందుకు గోదాములు కూడా సరిగా అందుబాటులో లేవు. ప్రస్తుతం కుటమి ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ యార్డు పాలక వర్గాన్ని నియమిస్తున్న తరుణంలో తమ సమస్యలపై దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

భారతదేశ జనాభాలో అధిక శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తుంటారు. వ్యవసాయం గిడ్డంగుల నిర్వహణతో ముడిపడి ఉంటుంది. వ్యవసాయ రంగంలో సాంకేతికత పెరుగుతున్న నేపథ్యంలో తక్కువ కాలంలోనే పంటలు చేతికి వస్తున్నాయి. పంటలను కాపాడుకునేందుకు గిడ్డంగులకు కూడా డిమాండ్ పెరుగుతోంది. రైతులకు ఇబ్బందులు లేకుండా ఉండాలని పంటను కాపాడుకునేందుకు ప్రభుత్వాలు గోదాముల నిర్మాణాలు చేశారు. రైతులు తమ ఉత్పత్తులు, పంటను వర్షం, ఇతర జంతువుల నుంచి రక్షించుకోవడానికి గోదాముల్లో భద్రపరుస్తారు.

కృష్ణా జిల్లాలో ఉయ్యూరు, గుడివాడ, మచిలీపట్నం రెవెన్యూ డివిజన్ల పరిధిలో మార్కెట్ యార్డుల నిర్మాణం జరిగింది. రైతులకు ఉపయోగపడే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో కృష్ణా జిల్లాలో 19 మార్కెట్ యార్డుల్లో గోదాములను నిర్మాణం చేశారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా మార్కెట్ యార్డుల ద్వారా రైతులకు సాగు కోసం అందించాల్సినవి అందించేవారు. మార్కెట్ యార్డుల పాలన కోసం పాలక మండలిని కూడా ఏర్పాటు చేసేవారు. గత ప్రభుత్వ తీరు వల్ల కృష్ణా జిల్లాలోని మార్కెట్ యార్డులు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి.

మార్కెట్ యార్డ్ కమిటీలకు ఛైర్మన్లు: కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్కెట్ యార్డు ఛైర్మన్ల నియామకం చేపట్టింది. వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీలకు ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్లను ప్రకటించగా, త్వరలో డైరెక్టర్లను నియమించనున్నారు. గుడివాడ నియోజకవర్గంలోని గుడ్లవల్లేరు మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్గా పొట్లూరి రవికుమార్, పెనమలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్గా అన్నే ధన రామకోటేశ్వరరావుని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

అవనిగడ్డ నియోజకవర్గంలోని ఘంటసాల మార్కెట్ యార్డు ఛైర్ పర్సన్గా తోట కనకదుర్గను, పామర్రు నియోజకవర్గం మొవ్వ మార్కెట్ యార్డు ఛైర్మన్గా దోనేపూడి శివరామయ్యను నియమించారు.

కొత్తగా ఛైర్మన్లకు స్వాగతం పలుకుతున్న సమస్యలు: కొత్తగా వస్తున్న ఛైర్మన్లకు యార్డుల్లో సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో మార్కెట్ యార్డులను గాలికి వదిలేయడంతో ఉన్న సమస్యలు పరిష్కరించాలంటే కొత్త ఛైర్మన్లకు తలకుమించిన భారంగా మారనుంది. పెనమలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి కంకిపాడు గ్రామం ప్రధాన కేంద్రంగా ఉంది. కంకిపాడులోనే యార్డు నిర్మాణం చేశారు. అయితే యార్డుకు కొత్త పాలకవర్గం త్వరలో ప్రమాణ స్వీకారం చేయనుంది. ఇప్పటికే ఛైర్మన్, డైరెక్టర్ల నియామక ప్రక్రియ పూర్తయిన విషయం తెలిసిందే. గత రెండేళ్లుగా పూర్తి స్థాయి పాలకవర్గం లేకపోవడంతో ఈ యార్డులో పలు సమస్యలు తిష్ట వేశాయి.

కంకిపాడు మార్కెట్ యార్డులో ప్రధానంగా రైతుబజార్లు, చెక్ పోస్టుల్లో అక్రమ




వసూళ్లు, భారీగా పెరిగిన బకాయిలు, అధ్వానంగా డొంక రహదారులు, శాశ్వత ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, పశువుల సంత నిర్వహణ, యార్డ్ స్థలం బాగు చేయడం, సదస్సుల ఏర్పాటు, రాయితీపై విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల అందజేత, వ్యయసాయ యాంత్రీకరణ వంటి అంశాలపై కొత్త ఛైర్మన్లు దృష్టి సారిస్తే రైతులకు మేలు జరుగుతుంది. గత రెండేళ్లుగా కంకిపాడు, తాడిగడప రైతుబజార్లలో మామూళ్ల వసూలుతో రైతులు, కొనుగోలుదారులు నష్టపోతున్నారు. దళారులు అక్కడే ఉండడంతో ధరకు సరిపడ నాణ్యమైన కూరగాయలు అందుబాటులో ఉండడం లేదని విమర్శలు వస్తున్నాయి.

చిట్టడవిలా తయారైన కంకిపాడు మార్కెట్ యార్డు: దాన్యం సేకరణ కమిషన్, కంకిపాడు మార్కెట్ యార్డులో గత ఆరేళ్లుగా మూతపడిన మినీ పాల ప్రాజెక్ట్ అద్దె బకాయిలు మొత్తం 60 లక్షలకు పైగా ఉన్నాయి. వీటి వసూళ్లపై కొత్త పాలక వర్గం, అధికారులు శ్రద్ధ చూపాల్సి ఉంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అధ్వాన స్థితిలోకి మారిన ఏఎంసీ పరిధిలోని కంకిపాడు, పెనమలూరు మండలాల్లో డొంక రహదారులను పునరుద్ధరించాలి. విశాలమైన అధునాతన గిడ్డంగి, స్థలాన్ని స్వాధీనం చేసుకోవాల్సి ఉంది. రైతులకు ఉపయోగపడేలా మరో నాలుగు గిడ్డంగుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఏఎంసీకి అదనపు ఆదాయం చేకూరే విధంగా సుమారు 10 ఎకరాల విస్తీర్ణం కలిగిన కంకిపాడు మార్కెట్ యార్డ్ చిట్టడవిలా తయారైంది.

మొక్కలు నాటి సుందరీకరణ పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

గత ప్రభుత్వ హయాంలో కంకిపాడు మార్కెట్ యార్డులో ఒక్క ధాన్యం గింజను కూడా దాచుకోలేదని రైతులు వాపోతున్నారు. యార్డుకు వచ్చిన రైతులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదన్నారు. పంటను దాచుకునే అవకాశం లేకపోవడంతో వచ్చిన ధరకే పంటను అమ్ముకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేసుకుంటున్నారు. ప్రస్తుతం కుటమి ప్రభుత్వం అయినా తమ సమస్యలపై దృష్టి పెట్టాలని రైతులు కోరుతున్నారు.

# చంద్రబాబు మోసాలు క్లైమాక్స్కు..! జగన్ సంచలన వ్యాఖ్యలు..



అమరావతి, పలనాడు జ్యోతి : మరోసారి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై ఫైర్ అయ్యారు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి.. వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో సమావేశమైన ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చంద్రబాబు మోసాలు క్లైమాక్స్కు చేరుకుంటున్నాయి.. P-4 అనే కొత్త మోసాన్ని మొదలుపెడతాడు. సమాజంలో ఉన్న 20 శాతం పేదవాళ్ల బాగోగులకు 10 శాతం మందికి అప్పగిస్తాడంట? రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు ఎన్ని ఉన్నాయో చంద్రబాబుకు తెలుసా? రాష్ట్రంలో 1.61 కోట్ల కుటుంబాలు ఉంటే అందులో 1.48 కోట్ల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుదారులు ఉన్నారు. వీరంతా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. రాష్ట్రంలో ఆదాయ పన్ను కట్టేవారు ఎంతమంది ఉన్నారో చంద్రబాబుకు తెలుసా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో 8.6 లక్షల మంది ఇన్కంట్యాక్స్ కడుతున్నారు. ఆయన చెప్పిన ప్రకారం.. ఈ 1.48 కోట్ల మంది కుటుంబాలను 8.6 లక్షల మందికి అప్పగించాలి కదా? ఇన్ని రకాలుగా మోసాలు చేస్తాడు చంద్రబాబు. చివరకు చంద్రబాబు మీటింగ్ల నుంచి ప్రజలు వెళ్లిపోతున్నారు. చంద్రబాబుకు అన్నీ తెలుసు.. కానీ, కావాలనే మోసం చేస్తాడు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గురించి అడిగితే రాష్ట్రం అప్పుల పాలు అంటాడు అంటూ ఎద్దేవా చేశారు.

సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ ఎగరగొట్టడానికి అప్పులపై అబద్ధాలు చెప్తున్నాడు అని మండిపడ్డారు జగన్.. ప్రజలకు సమస్యలు వస్తే వాటి పరిష్కారంకోసం తపించే ప్రభుత్వం రావాలని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని తెలిపారు.. మాటచెప్తే.. ఆ మాటమీద నిలబడే ప్రభుత్వంకోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు.. ఇక, మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉందని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల సమావేశంలో వ్యాఖ్యానించారు.. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని.. నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను అన్నారు. ఉప ఎన్నికల్లో మీరు చూసిన తెగువకు, ధైర్యానికి హాట్సాఫ్. మరో 50 చోట్ల ఎన్నికలు జరిగితే, 39 స్థానాలు వైయస్సార్సీపీ గెలిచింది.. కార్యకర్తలు తెగింపు చూపారు. తెలుగుదేశం పార్టీకి ఈ స్థానాల్లో ఎక్కడా గెలిచే నంబర్లు లేవు%% వారికి సంఖ్యా బలం లేనే లేదు. కానీ, భయాందోళనల మధ్య ఎన్నికలు నిర్వహించాలనుకుంది. పోలీసులతో భయపెట్టి, బెదిరించారు. ఇన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నానని చెప్పుకుంటున్న చంద్రబాబుకి బుద్ధిలేదు అని హాట్ కామెంట్లు చేశారు. వాస్తవంగా ఈ ఎన్నికలను టీడీపీ వదిలేయాలి. కానీ, అధికార అహంకారంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చూశారు. నిజం ఇది ధర్మమేనా? న్యాయమేనా? అని ప్రశ్నించారు.. చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తోంది. ఈ 11 నెలల కాలంలో ఎక్కడా ఒక నాయకుడిలా చంద్రబాబు వ్యవహరించలేదు. ప్రజలకిచ్చిన హామీల విషయంలో మోసం చేశారు. 143 హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారు. చంద్రబాబు పాలనలో అబద్ధాలు, మోసాలే కనిపిస్తున్నాయని దుయ్యబట్టారు.

వైయస్సార్సీపీ పాలనలో ఏదో ఒక బటన్ నొక్కేవాళ్లం.. ఏదోరూపంలో ప్రతి కుటుంబానికీ మంచి జరిగింది అన్నారు జగన్.. ఇప్పుడు ప్రజల్లోకి కార్యకర్తలను పంపే పరిస్థితి చంద్రబాబుకు లేదు. తిరుపతి మున్సిపల్ ఉప ఎన్నికల్లో జరిగిన అక్రమాలను ప్రజలంతా చూశారు. విశాఖపట్నంలో కూడా అవిశ్వాస తీర్మానం పెట్టి, అక్కడ అక్రమాలు చేస్తున్నారు. మన కార్పొరేటర్లను కాపాడుకునే ప్రయత్నం మనవాళ్లు చేశారు. 40 వ వార్డు కార్పొరేటర్ ఇంటికి వెళ్లి.. ఆయన భార్యను భయపెట్టే ప్రయత్నం పోలీసులు చేశారు. రామగిరిలో 10 ఎంపీటీసీల్లో 9కి వైయస్సార్సీపీవే. కానీ అక్కడ ఎన్నిక జరగనీయకుండా అడ్డుకుంటున్నారు. భద్రత పేరుతో పోలీసులు తీసుకెళ్లి.. దారి మళ్లించి, స్వయంగా ఎస్సై.. ఎంపీటీసీలను కిడ్నాప్చేసే పరిస్థితి. అప్పటికీ వినకపోతే, ఏకంగా మండల కార్యాలయంలో నిర్బంధించి బైండోవర్ చేశారు. అంతటితో ఆగకుండా లింగమయ్య అనే బీసీ నాయకుడ్ని చంపేశారు. ప్రతి నియోజకవర్గంలో చంద్రబాబు ఇలాంటి దారుణాలు చేయిస్తున్నారు. ప్రభుత్వం అంటే ఇలాంటి పాలన చేస్తుందా?చంద్రబాబు సొంత నియోజకవర్గంలో 16కు 16 ఎంపీటీసీలు మనవాళ్లే. ఆరుగుర్ని ప్రలోభపెట్టి.. తీసుకెళ్లిపోయాడు. 9 మంది వైయస్సార్సీపీతోనే ఉన్నారు. వారిని ఎన్నికల కేంద్రానికి వెళ్లనీయకుండా పోలీసులు, టీడీపీ వాళ్లు అడ్డుకున్నారు. కోరం లేకపోయినా.. గెలిచామని డిక్లేర్ చేయించుకున్నారని ఆరోపించారు..

రాష్ట్రానికి సీఎం, కుప్పంకు ఎమ్మెల్యే చంద్రబాబే.. అయినా సరే.. ఒక చిన్నపదవికోసం ఇన్ని దారుణాలు చేశారు అని మండిపడ్డారు జగన్.. ఈ ఎన్నికల్లో నా చెల్లెమ్మలు, నా అక్కలు మరింత గట్టిగా నిలబడ్డారు. దీనికి నేను గర్వపడుతున్నాను. ఇలాంటి ఘటనలు జరుగుతున్న పార్టీ ప్రజాప్రతినిధులు గట్టిగా నిలబడి స్ఫూర్తిని చూపించారు. వీరు చూపించిన స్ఫూర్తి చిరస్థాయిగా ఉంటుంది. కష్టకాలంలో పార్టీ పట్ల మీరు చూపించిన నిబద్ధతకు మీ జగన్ ఎప్పుడూ రుణపడి ఉంటాడు. రాబోయే రోజులు మనవి.. కళ్లు మూసుకుంటే మూడేళ్లు గడిచిపోతాయి. వైయస్సార్సీపీ అఖండ మెజార్టీతో గెలుస్తుంది. ఈసారి కార్యకర్తలకోసం కచ్చితంగా పార్టీ నిలబడుతుంది. కోవిడ్ కారణంగా నేను కార్యకర్తలకు చేయాల్సినంత చేయలేకపోవచ్చు. జగన్ 2.0 దీనికి భిన్నంగా ఉంటుంది. కార్యకర్తలకోసం గట్టిగా నిలబడతాను అని హామీ ఇచ్చారు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.

# ఆంధ్రప్రదేశ్ రీ-సర్వే ప్రాజెక్ట్ గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



పోలవరం/జీలుగుమిల్లి/పలనాడు జ్యోతి ప్రతినిధి ఈరోజు జీలుగుమిల్లి మండలం, తాటి ఆకులగూడెం పంచాయతీ ఆఫీస్ వద్ద రెవిన్యూ డిపార్ట్మెంట్ వారు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్ట్ గ్రామ సభలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొనటం జరిగింది వారే స్వయంగా అర్జీలు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, వాటి పరిష్కారానికి డిపార్ట్మెంట్ వారిని ఆదేశించటం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, పంచాయతీ ప్రెసిడెంట్ వనమా రాంబాబు, ఎమ్మార్వో ఉదయ్, రీసర్వే డిటి పెద్ది రాజు, చిర్రి శ్రీను, కోల మధు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చెన్నూరులో రైతుల నమోదు కార్యక్రమం





కావలి పలనాడు జ్యోతి: కావలి నియోజకవర్గం లోని దగదర్తి మండలంలో గల చెన్నూరు మరియు ఉలవపళ్ళ గ్రామాలలో జరుగుతున్న రైతుల నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు అందరూ తప్పనిసరిగా రైతుల నమోదును స్థానిక రైతు సేవా కేంద్రాలలో వి ఏ ఏ ల ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్లు జరగకపోతే ప్రభుత్వం నుండి ఎలాంటి లబ్ది చేకూరదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ లు శేషగిరి, నరసోజీ, నాగరాజు మరియు మండల వ్యవసాయాధికారి పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు వాకౌట్




అమలాపురం పలనాడు జ్యోతి ఏప్రియల్ 2 :ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించినందుకు నిరసిస్తూ అమలాపురం మండల పరిషత్ సమావేశం నుండి ఎస్సీ జడ్పీటీసీ,ఎంపిటిసిలు, సర్పంచులు వాకౌట్ చేశారు. అందుకు మిగిలిన ప్రజాప్రతినిధులు కూడా సహకరించారు . బుధవారం ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మి అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా వర్గీకరణ బిల్లును ఆమోదించిందని వైస్ ఎంపీపీ బాలకృష్ణ, ఎంపిటిసి రేవు శీను అభ్యంతరం తెలిపారు. ఎంపీడీవోకు వినతి పత్రం అందించారు. ఎస్సీ ప్రజాప్రతినిధులు వాకౌట్ చేశారు.

# కొల్లిపర సామాజిక ఆరోగ్య కేంద్రంలో కాలం చెల్లిన మందులు



కొల్లిపర పలనాడు జ్యోతి: మండల కేంద్రమైన కొల్లిపర గ్రామంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు కాలం చెల్లిని మందులు ఇవ్వడంతో ఆందోళన నెలకొన్నది. బుధవారం నాడు ఉదయం అనారోగ్యంతో వెళ్లిన ఒక మహిళకు మందులు ఇచ్చే క్రమంలో 2024వ సంవత్సరానికి చెందిన మందులను ఇవ్వడం జరిగినది. మందులు తీసుకున్న ఆ మహిళ దాని మీద ఉన్న తేదీని చూసి సూపర్నెంట్ భరత్ మౌఖికంగా ఫిర్యాదు చేయగా పొరపాటున ఒక సీటు వచ్చినది సర్దుకుపోండి అని అన్నారు, అని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూపర్నెంట్ భరత్ ని వివరణ అడగ్గా అదేమీ లేదు కింద పడిపోయిన మందులు తీసి ఇచ్చినట్లు ఉన్నారు అని ఉద్యోగులపై సానుభూతి చూపిస్తూ వారిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రం వారు విధులకు ఆలస్యంగా వస్తున్నారని అనేక ఆరోపణలు ఉన్నాయి.

# అరుదైన నల్లమట్ట చేప !

యు.కొత్తపల్లి (కాకినాడ):పలనాడు జ్యోతి: ఉప్పాడ మత్స్యకారుడికి ఒక అరుదైన చేప లభ్యమయింది బుధవారం మత్స్యకారుడు తీరంలోకి చేపలు పట్టడానికి వెళ్ళగా 20 కేజీలు ఉన్న నల్ల మట్ట చేప లభ్యమైనట్లు మత్స్యకారుడు తెలిపారు. దీనిని హార్బర్ వద్ద వేలం వేయగా, ఒక వ్యక్తి 6,000 రూపాయలకు సొంతం చేసుకున్నారు. నల్లమట్ట చేప మూడు కేజీల నుండి 40 కేజీల వరకు బరువు ఉంటుందని, అయితే ఇవి అతి తక్కువగా లభ్యమయ్యే చేప అని మత్స్యకారులు తెలిపారు.

# అరుణాచలం వెళ్ళు శివ భక్తులకు సదావకాశం



పలనాడు జ్యోతి – గుంటూరు – ఏపీ స్టేట్ బ్యూరో : గుంటూరు మరియు పరిసర ప్రాంత శివ భక్తులకు,ప్రయాణీకులకు తెలియజేయునది ఏమనగా, అరుణాచలం లో ఏప్రియల్ 12 వ తారీఖున పౌర్ణమి సందర్భంగా జరిగే గిరి ప్రదక్షణ మహోత్సవాలకు గుంటూరు 2 డిపో నుండి స్పెషల్ హైటెక్ (2o2 )పుష్ బ్యాక్ బస్ ఏర్పాటు చేశామని ఈ బస్ ఏప్రియల్ 10 వ తారీకు రాత్రి 9:15 గంటలకు గుంటూరు లో బయలు దేరి, ఏప్రియల్ 11 వ తారీఖున శ్రీకాళహస్తి,కాణిపాకం, శ్రీ పురం గోల్డెన్ టెంపుల్ దర్శించుకొని అదే రోజు రాత్రి అక్కడ నుండి బయలుదేరి పౌర్ణమి రోజు అనగా ఏప్రియల్ 12 వ తారీఖు ఉదయం అరుణా చలం చేరుకుంటుందని , అదే రోజు అరుణా చలేశ్వరుని దర్శించుకొని,ఏప్రియల్ 12 వ తారీకు సాయంత్రం అరుణాచలం లో బయలు దేరి ఏప్రియల్ 13 వ తారీకు ఉదయం 6:30 గంటలకు గుంటూరు చేరుతుందని ఈ సర్వీస్ కు 96164 నెంబర్ ద్వారా ఆన్లైన్ రిజర్వేషన్ చేసుకొనే అవకాశం కల్పించామని,ఈ సదవకాశంను గుంటూరు మరియు పరిసర ప్రాంత శివ భక్తులు, ప్రయాణీకులు ఉపయోగించుకోవాలని ఒక్కో టికెట్ ధర 2420/– రూ.ఎ మాత్రమేనని,అదనపు సమాచారం కోసం సంప్రదించవలసిన 7382894613 7382896403 నంబర్ లను సంప్రదించాలని గుంటూరు 2 డిపో మేనేజర్ షేక్ అబ్దుల్ సలామ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి



పలనాడు జ్యోతి చీరాల ఆర్సి ఇంచార్జ్: విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలని జిల్లా సైన్సు అధికారి మహమ్మద్ సాదిక్ పిలుపునిచ్చారు. ఏపీ విద్యాశాఖ, ఎస్సీఆర్టీ, సమగ్రశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో దాగున్న సృజనాత్మకతను వెలికితీసి వారిలో వ్యాపార నైపుణ్యాలను పెంపొందించి 21వ శతాబ్దపు వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా బుధ వారం విద్యార్థులకు వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమానికి(ఈఎండీపీ ) సంబంధించిన జిల్లా స్థాయి పోటీలు స్థానిక ఎన్ఆర్పియం ఉన్నత పాఠశాలలో నిర్వహించారు .జడ్పీ ఉన్నత పాఠశాల,బూదవాడ,జె.పంగులూరు మండలం విద్యార్థులు చేసిన ఆయుర్వేదిక్ మెడిసిన్ ఫర్ కిడ్నీ ప్రోబ్లమ్స్ (ప్రకృతి వైద్యం), చీరాల ఎన్ ఆర్ పి ఎం విద్యార్థులు చేసిన "ధన్వంతరి–దంత సిరి " (పళ్ళ పొడి ) ప్రాజెక్టులు రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 10 ప్రాజెక్టులు పాల్గొనగా రెండు ప్రాజెక్టులను విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేశారు. విజేతలకు ప్రశంసా పత్రాలు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా గీత యంగ్ సైంటిస్ట్ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, విశ్రాంత వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు అంగలకుదిటి నాగ వీరభద్రాచారి వ్యవహరించగా జిల్లా సైన్సు సమన్వయ కర్త పవని భాను చంద్రమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆలూరి వెంకటేశ్వరరావు ఈఎండిపి జిల్లా సమన్వయకర్త రమణకుమారి తదితరులు

# అంతర్వేది లో ముగ్గుల పోటీలు...





సఖినేటిపల్లి పలనాడు జ్యోతి, ఏప్రియల్ 2:డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది దేవస్థానంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీని నిర్వహించారు. దీనికి ప్రథమ డ్రెస్సింగ్ టేబుల్, ద్వితీయ గ్రైండర్, తృతీయ మిక్సీ బహుమతులు మహిళలు, విద్యార్థిని, గెలుచుకున్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళలకు బహుమతులు, గాజులను ఎంపీటీసీ బి. నాగరాజు, గ్రామ సర్పంచ్ కే జాను బాబు చేతుల మీదగా అందజేశారు. ఆలయం నకు వచ్చిన ఇద్దరు మహిళలు పోటీలో పాల్గోవడం విశేషం. ఈ కార్యక్రమంలో ఏం సూరిబాబు, వెంకటేశ్వర్లు, వీరాస్వామి, వాసు, ఏసు, రఫిక్, వెంకటేశ్వరరావు, పాండురంగారావు, రాజు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# రేపే రాజ్యాంగంపై అవగాహన 2వ జిల్లా సదస్సు





పల్నాడుజ్యోతి: ఏప్రిల్2,(కూనవరం ) అల్లూరి సీతారామరాజు జిల్లా,అంబేద్కర్ యువజన సంఘం, ఏజెన్సీ ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 3 వ తేదీన కాచవరం గ్రామం అంబేద్కర్ సెంటర్ నందు నిర్వహించే రాజ్యాంగం పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం, ఏజెన్సీ ప్రజా సంక్షేమ సంఘం నాయకులు ములకలపల్లికిషోర్ ,కనకం శ్రీమన్నారాయణ లు జిల్లా సదస్సు కార్యక్రమానికి సభ అధ్యక్షత వహిస్తున్న అధ్యక్షులు కొక్కెరపాటి రవీంద్ర ఒక ప్రకటనలో వెల్లడించారు ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా ప్రముఖ న్యాయవాదులు విద్యార్థి సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు, విద్యావంతులు హాజరవుతున్నట్లు ఈ జిల్లా సదస్సుకు హాజరైన వారికి భోజన సదుపాయం కల్పిస్తున్నామని వారు వెల్లడించారు

# తల్లికి నార్మల్ డెలివరీ పై అవగాహన

కొత్తపేట పలనాడు జ్యోతి ఏప్రియల్ 2:ప్రభుత్వ (సి.హెచ్.సి – కమ్యూనిటీ హెల్త్ సెంటర్) ఆసుపత్రి లో తల్లికి నార్మల్ డెలివరీ వలన తల్లికి బిడ్డకు కలిగే ప్రయోజనాలపై అవగాహన ర్యాలీ ఆంధ్రప్రదేశ్ సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరి(ఐ.ఎ.ఎస్) మరియు డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా పి.కార్తీక్ సూచనల మేరకు కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి లో తల్లికి నార్మల్ డెలివరీ వలన తల్లికి బిడ్డకు కలిగే ప్రయోజనాలపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది. హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.గన్నవరపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తల్లికి సాధారణ కాన్పు వలన తల్లికి క్షేమం బిడ్డకు రక్షణ, తల్లి బిడ్డల సంక్షేమం మన ప్రధమ ధ్యేయం, ప్రతి ఒక్కరం సాదరణ కాన్పుని ప్రోత్సహించాలని, గర్భము దాల్చక ముందే సాదరణ కాన్పు పై అవగాహన కొరకు దగ్గరలో ఉన్న ఆసుపత్రిలో కౌన్సిలింగ్ తీసుకోవడం మంచిది ,తల్లికి క్షేమం బిడ్డకు రక్షణ తక్కువ ఖర్చు ఉంటుంది , తల్లి శిశువు మరణాల రేటు తగ్గుతుందని తెలిపారు. తల్లి వెంటనే కొలుకుంటుంది, వెంటేనే బిడ్డకు ముర్రు పాలు ఇస్తుందని, తల్లి బిడ్డ మధ్య అనుబంధం ఏర్పడుతుందని పేర్కొన్నారు. తల్లి మానసికంగా ఆత్మస్థైర్యం కలిగి పాలు సమృద్ధిగా ఉత్పత్తి అవ్వడం ముర్రు పాలు ఇవ్వడం



వలన బిడ్డకు,రోగనిరోధక శక్తి పెరుగుతుంది ,ముర్రు పాలు ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది.బిడ్డకు శ్వాసకోశ సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది, బిడ్డకు మంచి తెలివి తేటలు, మంచి ఆరోగ్యం ,తరువాతి గర్భం కూడా సాధారణ డెలివరీ అయ్యే అవకాశం తల్లికి రొమ్ము కాన్సర్ వచ్చే అవకాశం తక్కువ , అధిక బరువు పెరగదు సిజేరియన్ కాన్పు వలన అధిక రక్త స్రావం,రక్త హీనత కలుగుతుంది,తల్లికి ఇన్ఫెక్షన్ లు,ఆర్థికంగా అధిక ఖర్చు తల్లి బిడ్డ మరణాల రేటు పెరిగే ప్రమాదం, డెలివరీ అనతరం తల్లి మత్తు నుండి మేల్కొనడానికి 3 నుండి 4 గంటల పడుతుంది,తల్లి పూర్తిగా కొలుకోవడానికి 6 వారాలు పడుతుంది , ముర్రుపాలు ఇవ్వలేకపోవడం, ముర్రుపాలు రెండు రోజులు మాత్రమే వస్తాయి ,తల్లి బిడ్డ మధ్య అనుబంధం ఉండదు ,తల్లి మానసికంగా సిద్ధపడకపోడడం వలన పాలు సరిగా ఉత్పత్తి అవ్వకపోడవం ,ముర్రు పాలు ఇవ్వక పోవడం వలన బిడ్డకు రోగనిరోధక శక్తి తగ్గుతుంది ముర్రు పాలు ఇవ్వక పోవడం బిడ్డకు ఇన్ఫెక్షన్లు సోకే అవకాశం ఉన్నది, బిడ్డకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు బిడ్డకు తరచూ అనారోగ్యం మరియు తెలివి తక్కువ తనము, తరువాత గర్భం కూడా సిజేరియన్ డెలివరీ అయ్యే అవకాశాలు ఎక్కువ తల్లికి మానసిక మరియు శారీరక సమస్యలు, తల్లి అధిక బరువు పెరుగుతుంది తేదీలు,సమయాలు పాటించడం వలన బిడ్డ ఆరోగ్యం పై ప్రభావం చూపే అవకాశం ఉన్నది ,కావున ప్రతి ఒక్కరూ తల్లి బిడ్డల సంక్షేమం సాదరణ కాన్పుని ప్రోత్సహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సూపరింటెండెంట్ డా.వంశీ, గైనెకాలజిస్ట్ డా.అన్నపూర్ణ, ఐసిటిసి సిబ్బంది, స్టాఫ్ నర్సులు, మరియు ఏఎన్ఎం లు ,ఆశా వర్కర్లు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# డైనింగ్ హాల్ ప్రారంభించిన జిల్లా విద్యాశాఖ అధికారి

అమలాపురం పలనాడు జ్యోతి ఏప్రిల్ 2 :అయినవిల్లి మండలం విలస గ్రామపంచాయతీ పరిధిలోని జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి కొప్పిశెట్టి రామకృష్ణ, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వారి సహకారంతో అదునీక రించబడిన బాయ్స్ ,గర్ల్స్ డైనింగ్ హాల్ ను జిల్లా విద్యాశాఖధికారి నలీం భాషా, ప్రారంభించారు. జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో సెలెక్ట్ అయిన ఏలూరు విద్యార్థులకు అభినందన సత్కారం నిర్వహించి లక్ష రూపాయలు విరాళం అందజేసినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో దాత కొప్పిశెట్టి రామకృష్ణ, జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపీపీ విజయలక్ష్మివెంకట రమణ, సీఎంఓ సుబ్రహ్మణ్యం, ఏ ఎం ఓ రాంబాబు,డిఎస్ఓ సుబ్రహ్మణ్యం ఎఫ్ ఎం సి ఛైర్మన్ చక్రవర్తి, ఎంపీటీసీ కుప్పాల ఈశ్వరి రాంబాబు, ప్రధానోపాధ్యాయులు పివి రవిప్రసాద్ తదితరులు పాల్గున్నారు.







# పాస్టర్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి : పాస్టర్స్ సంఘ నేతలు

ఆలమూరు (కోనసీమ) :పలనాడు జ్యోతి: రాజమహేంద్రవరం రూరల్ పరిధిలోని జాతీయ రహదారిపై పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతిపై సమగ్ర విచారణ చేయాలని మండల పరిధి పాస్టర్స్ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పాస్టర్ల ఐక్య సహవాసము ఆధ్వర్యంలో సభ్యులంతా కలిసి నిరసన ర్యాలీ నిర్వహించి తాహసిల్దార్ కె.జె.ప్రకాష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో అనుమానాలను కలిగిస్తున్న పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతిని రోడ్డు ప్రమాదంగా వదిలి వేయవద్దని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని కోరారు. సమగ్ర విచారణ చేసి ప్రవీణ్ పగడాల కుటుంబానికి న్యాయం చేయాలని, ఆయన చనిపోవడానికి గల కారణాలను కనిపెట్టి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

RNI No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
తెలుగు దినపత్రిక
గురువారం.03.04.2025

# పురాతన దేవాలయాలు అభివృద్ధికి ప్రణాళికలు

## దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు దిశ నిర్దేశం చేసిన ఎమ్మెల్యే పితాని



పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: ఆచంట/ పోడూరు: ఏప్రిల్ 2: దేవాదాయ ధర్మాదాయ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆచంట ఎమ్మెల్యే రాష్ట్ర శాసనసభహక్కుల కమిటీ చైర్మన్ పితాని సత్యనారాయణ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోడూరు మండలం కొమ్ము చిక్కాల క్యాంపు కార్యాలయంలో దేవాలయ ధర్మాదాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దాతల సహకారంతో పురాతన దేవాలయాలు ఆధునికరించాలని అన్నారు రానున్న పుష్కరాలు నిమిత్తం వశిష్ట గోదావరి కి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవాలయాలు ౧ సుందరీకరించాలని కోరారు అలాగే కోడేరు రేవు దగ్గర కొత్త హంగులతో ఆలయాన్ని నిర్మాణం 5 చేపట్టాలని కోరారు ఆచంట ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి కోడేరు శివాలయం ౧ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు పుష్కర రేవులను ఆధునికరించాలని ఇప్పటికే పలు సూచనలు చేసామని తలనుగుణంగా అంచనాలు సిద్ధం చేయాలని అన్నారు. నత్తా 5 రామేశ్వరం జుత్తిగ దేవాలయాలు అభివృద్ధి పరచాలని కోరారు నత్తా రామేశ్వరంలో స్థానిక ) కోనేరులో గోస్తానీ నది నుండి కోనేరులోకి మురుగునీరు రాకుండా వాల్ నిర్మాణం చేపట్టాలని 5 కోరారు. కొటాలపర్రు లోని ఆలయానికి కోనేరు ఆధునీకరణ పనులు చేపట్టాలని కోరారు ఈ ౧ ఆలయాన్ని స్వయంగా అధికారులు సందర్శించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ) ఆచంట రామేశ్వర స్వామి ఆలయం గాలిగోపురం ఎదురుగా ఉన్న షెడ్లను తొలగించి ఆలయం ౧ కొత్త హంగులు వచ్చేలా సుందరీకరించాలని కోరారు, భీమలాపురం కరుగోరుమిల్లి పెదమల్లం ) మాచేనమ్మ అమ్మవారి ఆలయంవద్ద రేవును నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ ) కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.


# రోడ్డు సదుపాయం కల్పించాలి-:కోటేశ్వరరావు





పలనాడు జ్యోతి ఏప్రియల్ 2.అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం జర్రకొండ పంచాయతీ బండగరువు గ్రామం మారుమూల గిరిజన ప్రాంత ప్రజలు రోడ్డు సదుపాయం లేక తీవ్ర ఇబ్బదులకు గురూవుతున్నారు. విషయం తెలుసుకున్న హుకుంపేట మండల జనసేన పార్టీ మండల అధ్యక్షులు కోటేశ్వరరావు పడాల్ ఈరోజు గ్రామానికి సందర్శించి ప్రజలకు ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు గేదలపాడు గ్రామానికి కిలోమీటర్ దూరంలో ఉన్న మా గ్రామానికి కనీసం రోడ్డు సదుపాయం లేక ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు కనీసం అస్పత్రికి వెళ్లాలన్నా, వృద్ధులు, వికలాంగులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, మధ్యలో ఉన్న వాగు వర్ష కాలంలో పూర్తిగా పొంగిపోయి నీటి ప్రవాహం ఎక్కువ ఉండడం వాళ్ళ కనీస అవసరాలకు బయటకు వెళ్ళడానికి కల్వర్ట్ కూడా లేకపోయి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని బాధను వ్యక్తపరిసారు. సమస్యను పరిష్కరించాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులకు వినతిపత్రం అందజేశారు. విషయం తెలుసుకున్న తరువాత వెంటనే మీ సమస్యను అధికారుల దృష్టిలో పెట్టి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని గ్రామస్థులకు తెలియజేయడమైనది. గ్రామస్తులు ఇన్ని ప్రభుత్వాలు వచ్చినా మా గోడును ఎవరు పట్టించుకోలేదు. కనీసం మీరైనా మా సమస్యను పరిష్కరిస్తారని ఆశభావం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో బంద గరువు, గేదలపాడు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆచంట ఏ ఎం సి చైర్మన్ గా కేతా సత్యవతి , పెనుగొండ ఏ ఎంసీ చైర్మన్గా బడేటి బ్రహ్మాజీ ఎంపిక






పలనాడు జ్యోతి పశ్చిమగోదావరి జిల్లా: ఆచంట/ పెనుగొండ: ఏప్రిల్ 2:ఎన్నికల అనంతరం కూటమి ద్వితీయ శ్రేణి నాయకులు నామినేట్లు పోస్టులు ఎప్పుడు భర్తీ చేస్తారు అని ఎదురు చూశారు. ఉగాది నాటికి నామినేట్ పోస్టులు భర్తీచేస్తామనిముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన నేపథ్యంలో పెనుగొండ ఆచంట వ్యవసాయ మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ పదవులు ఒకటి బిసి లకు మరొకటి కాపు సామాజిక వర్గానికి కేటాయించడంతో ఆశావాహులు పోటీపడ్డారు. కాపు జేఏసీ, బీసీ జేఏసీ నాయకులతో చర్చించిన అనంతరం తెలుగుదేశం పార్టీ శ్రేణులతో సమావేశం చేసి చైర్మన్ లను ఎంపిక చేశారు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ. ఆచంట ఏఎంసీ చైర్మన్గా టిడిపి మండల అధ్యక్షుడు కేతా మీరయ్య సతీమణి సత్యవతిని ఎంపిక చేశారు. పెనుగొండ వ్యవసాయ మార్కెటింగ్ యాడ్ చైర్మన్ గా బడేటి బ్రహ్మాజీని ఎంపిక చేసినట్లు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ప్రకటించారు. వైస్ చైర్మన్ గా జనసేన పార్టీకి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి, ఆచంట వైస్ చైర్మన్ గా బిజెపి పార్టీకి చెందిన వ్యక్తులను ఆ పార్టీ నాయకులకి బాధ్యతలు అప్పగించారు. డైరెక్టర్లను నియమించేందుకు ఇప్పటికే పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ దిశా నిర్దేశం చేశారు. దీంతో పార్టీ నాయకులు కార్యకర్తలు నామినేట్ పోస్టులు దక్కడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# భూ సమస్యల పరిష్కారం దిశగా రీసర్వే, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఆర్డీవో..



క్రోసూరు పలనాడు జ్యోతి ఏప్రిల్ 2. క్రోసూరు మండలం 88-తాళ్లూరు గ్రామంలో నిర్వహించిన రీసర్వేకి సంబంధించిన భూ సమస్యల పరిష్కారం కోసం చెపడుతున్నట్లు, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రెవిన్యూ డివిజనల్ అధికారి రమణకాంత్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం జరిగిన రీసర్వే కార్యక్రమం లో అయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ సర్వేతో గ్రామాలలో ఎన్నో దశాబ్దాల నుంచి ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు దగ్గరుండి తమ భూములను సర్వే చేయించుకోవాలని తెలిపారు.ఎన్నో ఏళ్ల నుంచి భూ సర్వే జరగకా రైతుల భూములు రికార్డులో నమోదు కాక పోవడంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరిత గతిన సర్వే పూర్తి చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణకాంత్ రెడ్డి, మండల తహసీల్దార్ వెంకట నాగరాజు, డిప్యూటీ తహసీల్దార్ సి హెచ్. శ్రీనివాస్, మండల నాయకులు నలజాల సదాశివరావు, గ్రామ సర్పంచ్,రైతులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం పట్టణం ఉప్పలమెట్ట మహిళల హాస్టల్ బయట పరిసర ప్రాంతాలలో లేని భద్రత



జంగారెడ్డిగూడెం పలనాడు జ్యోతి ప్రతినిధి ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలో ఉప్పల మెట్ట మహిళల గురుకుల పాఠశాల హాస్టల్ బయట పరిసర ప్రాంతం చుట్టూ రాత్రివేళ చాలా అంధకారంలో ఉన్న పరిస్థితి కనబడుతుంది హాస్టల్లో పనిచేసిటువంటి ఉపాధ్యాయురాల్లు గాని వర్కర్స్ గాని రాత్రివేళ రాకపోకలకు చాలా అంధకారంగా మారిన పరిస్థితి హాస్టల్ చుట్టూ అడవిని తలపించే చెట్లు ఉ ఒడటం కారణంగా మందుబాబులు, ఆకతాయిలు, ఇది ఆసరా తీసుకొని హాస్టల్ కీ వచ్చి వెళ్లే ఉపాధ్యాయురాల్లును, వర్కర్స్ పట్ల అసభ్య ప్రవర్తనకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎవరికి వాళ్ళు సమర్ధించుకుంటూ వారి పనిని చేసుకుంటూ వెళ్లడం వల్ల రోజు రోజుకి ఆకతాయిలా అల్లర్లు పెరుగుతూ ఉన్నవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు హాస్టల్ బయట పరిసర ప్రాంతాలలో రాత్రివేళ విద్యుత్ దీపాలు లేకపోవడం.. సీసీ కెమెరాలూ లేకపోవడం వలన ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నవని ఆరోపిస్తున్నారు ఈ గురుకుల పాఠశాలలో సుమారు 700 నుంచి 800 మంది మైనర్ విద్యార్థినిలు కలిగిన హాస్టల్ బయట చుట్టూ ఎటువంటి భద్రత పరమైన చర్యలు లేకపోవడం ఆకతాయిలకు అవకాశంగా మారింది అని ఆరోపిస్తున్నారు హాస్టలోపలే కాకుండా బయట కూడా సరైన భద్రతను కల్పించగలిగితే హాస్టల్లో పని చేసే ఉపాధ్యాయురాల్లుకు అదే విధంగా వర్కర్సకు హాస్టల్ లో ఉండే విద్యార్థినిలకు ఎటువంటి హాని కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడుతున్నారు

# అగర్తేశ్వర స్వామి వారి రాజ గోపుర శిఖర ప్రతిష్ట



పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ ఏప్రిల్ 2: పెనుగొండ మండలంలోని వడలి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీఅగర్తేశ్వర స్వామి వారి రాజగోపుర శిఖర ప్రతిష్ట వేడుకను బుధవారం వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా ముందుగాపుణ్యాహవాచనం, పంచగవ్యం, త్రిశూల పూజ, దీక్షాధారణ, వాస్తు పూజ, జలాధివాసం, క్షీరాధివాసంకార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా చేపట్టారు. ఈ పూజలను పురస్కరించుకుని భక్తులు పెద్దసంఖ్యలోతరలివచ్చారు.

# మాజీ యానిమేటర్పై మహిళల ఆందోళన



యు.కొత్తపల్లి (కాకినాడ):పలనాడు జ్యోతి: గతంలో యానిమేటర్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో డ్వాక్రా సంఘాల గ్రూపు సొమ్మును కాజేసి తిరిగి డ్వాక్రా సభ్యులకు ఇవ్వకపోవడంతో బుధవారం సంఘాల సభ్యులు కొత్తపల్లి పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టి మాజీ యానిమేటర్పై ఫిర్యాదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గత ఏడాది ఉప్పాడ కొత్తపట్నానికి చెందిన సూరి మల్ల ఆదిలక్ష్మి యానిమేటర్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో 12 లక్షల రూపాయలు గ్రూప్ సొమ్మును కాజేసిందని ఆ విషయాన్ని గ్రామ పెద్దలకు తెలపడంతో వారి సమక్షంలో ఎనిమిది లక్షల రూపాయలు తిరిగి ఇవ్వడం జరిగింది. మిగిలిన సొమ్ము నాలుగు లక్షల రూపాయలను ఇవ్వకుండా కాలయాపన చేసుకుంటూ రావడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నామని మహిళలు తెలిపారు. గ్రూపు సంఘాల సభ్యులకు న్యాయం జరగకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# రైతు నేస్తం కూటమి ప్రభుత్వం

## రైతులకు సబ్సిడీ పవర్ టిల్లర్ ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు



కొత్తపేట పలనాడు జ్యోతి ఏప్రిల్ 2 తెలుగుదేశం, జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం రైతు నేస్త ప్రభుత్వమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద లబ్దిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా రావులపాలెం మండలం కొమరాజులంక గ్రామానికి చెందిన రైతు జక్కంపూడి సూర్యచంద్రరావు, పొడగట్లపల్లి గ్రామానికి చెందిన రైతు కలిగినీడి వెంకటేశ్వరరావు,దేవరపల్లి గ్రామానికి చెందిన రైతు విత్తనాల సత్యవతి,మట్టా రామాంజనేయులు లకు సబ్సిడీ పై పవర్ టైలర్,పవర్ రీడర్ ను అందజేసినట్లు తెలిపారు.2 లక్షల 29 వేల 5 వందల రూపాయల పవర్ టిల్లర్ కు ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు సబ్సిడీతో రైతులకు పంపిణీ చేసిందన్నారు.అలాగే 76 వేల 5 వందలు రూపాయలు ఉ ఒడే పవర్ రీడర్ ను 30 వేల రూపాయల సబ్సిడీ తో రైతుకు అందించినట్టు తెలిపారు.రైతులకు అండగా ఉండేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని చెప్పారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే రైతుల కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ మరియు వ్యవసాయశాఖ అధికారులు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర సర్కార్, బీసీ సంఘాల పోరుబాట

## శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి ఏప్రిల్ 02పల్నాడు జ్యోతి జంతర్ మంతర్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో, టీపిసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి ఆధ్వర్యంలో పోరు గర్జన మహాధర్నా. రాగం నాగేందర్ యాదవ్ ఆదేశాల మేరకు పాల్గొన్న శేరిలింగంపల్లి డివిజన్ నాయకులు, కార్యకర్తలు.తెలంగాణ శేరిలింగంపల్లి మరియు తదితర జిల్లాల నుండి ఢిల్లీకి ప్రత్యేక రైల్లో తరలిన వచ్చిన 1500 మంది ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు. బీసీ బిల్లును పార్లమెంట్ లో ఆమోదించి.9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ. రాష్ట్రంలో స్థానిక సంస్థలతో పాటు విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులను ఇటీవల అసెంబ్లీ, కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించాయని. వీటిని పార్లమెంట్ లో ఆమోదించి, తొమ్మిదో షెడ్యూల్ లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర సర్కార్ తో పాటు బీసీ సంఘాల నేతలు డిమాండ్ చేస్తూ ఈ పోరు గర్జన మహా ధర్నా చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే చీఫ్ విప్ బీర్ల ఐలయ్య, సీనియర్ కాంగ్రెస్ లీడర్ మాజీ ఎంపి హన్మంత్ రావు, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్, ప్రొఫెసర్ కోదండరామ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ యాదావ మహాసభ జనరల్ సెక్రటరీ ఆర్ లక్ష్మణ్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ శ్రీనివాస్, ప్రముఖ సినీ నటుడు సుమన్, కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, ప్రవీణ్, సీనియర్ నాయకులు కాంగ్రెస్ శేరిలింగంపల్లి కన్స్టిట్యూన్సీ జనరల్ సెక్రటరీ యాదా గౌడ్, రవి యాదవ్, గోపాల్ యాదవ్, గౌతమ్, సుశాంత్, రాజు తదితర జిల్లాల బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన కె.నాగబాబు కి శుభాకాంక్షలు ..ఇంచార్జి అళహరి సుధాకర్



కావలి పలనాడు జ్యోతి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కే.నాగబాబు శాసన మండలి సభ్యులుగా బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కావలి నియోజకవర్గం జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిలల తరుపున వారికి ఇంచార్జి అళహరి సుధాకర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ జనసేన పార్టీ తరుపున శాసన మండలి సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మా అన్న జనసేన పార్టీ తరుపున ఎంపీ గా 2019 లో పోటీ చేసి 2025 లో పొత్తులో భాగంగా తను నిలబడాల్సిన సీటు వదులుకొని కేవలం పార్టీ కోసం పని చేసి పవన్ కళ్యాణ్ అన్న అయినప్పటికీ వారిని పార్టీ అధ్యక్షుడిగానే జనసైనికుడిలా పనిచేసి ఈ రోజు గా ప్రమాణస్వీకారము చెయ్యడము ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. వారికి మా కావలి నియోజకవర్గం తరుపున ప్రతి జనసేన నాయకుడి తరుపున వీరవనితలు మరియు జనసైనికుల తరుపున వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుకుంటూ అదే విధంగా శాసన మండలిలో జనసేన పార్టీ తరుపున హరిప్రసాద్ తో పాటు నాగబాబు ఇద్దరు ఉండడము పార్టీకి ఎంతో బలము మరియు ప్రజలకు ఉపయోగపడుతుంది అని ఆయన తెలిపారు.

# రేషన్ షాపుపై ఆకస్మిక దాడి - డీలర్ పై కేసు నమోదు ....



పలనాడు జ్యోతి చీరాల ఆర్సి ఇంచార్జ్: చీరాల పట్టణంలోని విఠల్ నగర్ లో ఉన్న రేషన్ షాప్ నంబర్ 0882019 పై బుధవారం ఉదయం రెవెన్యూ సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చీరాల మండల తహసీల్దార్ కె గోపికృష్ణ, సివిల్ సప్లై డిటి గీత ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆకస్మిక తనిఖీల్లో కేవలం 60 బస్తాల పీడీఎస్ రైస్ మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. గత 31వ తేదీన ప్రజా సరఫరా కొరకు దిగుమతి అయిన 244 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం, 460 ప్యాకెట్ల పంచదార, 418 ప్యాకెట్లు కందిపప్పు స్టాక్ రికార్డు ప్రకారం ఉ ఒడవలసినప్పటికీ కేవలం 30 క్వింటాలు పీడీఎస్ రైస్ మాత్రమే స్టాక్ ఉన్న విషయమై రేషన్ డీలర్ కామంచి ఝాన్సీ, ఆమె భర్త కుమార్ లను అధికారులు నిలదీశారు. సివిల్ సప్లై అధికారులు వద్ద నమోదు అయిన వాంగ్మూలం ప్రకారం మొత్తం సరుకులు ప్రజలకు పంపిణీ చేయకుండా అమ్మి వేసినట్లుగా వారు ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి పాపరాజు తోటలో నిర్వహించవలసిన రేషన్ షాప్ నెంబర్ 19 ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండా విఠల్ నగర్ లోని తన నివాసంలోని సెల్లార్ నందు నిర్వహిస్తున్న స్క్రాప్ షాపులో రేషన్ షాపు ఏర్పాటు చేసి 60 బస్తాల పీడీఎస్ రైస్ నిల్వ చేసినట్లు విచారణలో తేలింది. గత నెల రోజులుగా సదరు షాపు నిర్వహణ పై అనేక ఫిర్యాదులు కూడా అధికారులకు అందినట్లు తెలుస్తోంది. తనిఖీల అనంతరం షాపు యజమాని జ్యోతి పై 6ఏ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీలో లభించిన ఆధారాలతో చీరాల ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేయనున్నట్లు తహసీల్దార్ గోపికృష్ణ తెలిపారు. రేషన్ షాపు తనిఖీలు సందర్భంగా అధికారులు వెంట ఆర్ ఐ సత్యం, వీఆర్వోలు కళ్యాణ్, రాంబాబు, గోపాలకృష్ణ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# పాస్టర్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి : పాస్టర్స్ సంఘ నేతలు

ఆలమూరు (కోనసీమ) :పలనాడు జ్యోతి: రాజమహేంద్రవరం రూరల్ పరిధిలోని జాతీయ రహదారిపై పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతిపై సమగ్ర విచారణ చేయాలని మండల పరిధి పాస్టర్స్ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పాస్టర్ల ఐక్య సహవాసము ఆధ్వర్యంలో సభ్యులంతా కలిసి నిరసన ర్యాలీ నిర్వహించి తాహసిల్దార్ కె.జె.ప్రకాష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో అనుమానాలను కలిగిస్తున్న పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతిని రోడ్డు ప్రమాదంగా వదిలి వేయవద్దని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని కోరారు. సమగ్ర విచారణ చేసి ప్రవీణ్ పగడాల కుటుంబానికి న్యాయం చేయాలని, ఆయన చనిపోవడానికి గల కారణాలను కనిపెట్టి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఎడిటర్ : రామిసెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



## క్రోసూరు పాలిటెక్నిక్ కళాశాల యందు ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ తరగతులు : ప్రిన్సిపాల్ రమాదేవి.




క్రోసూరు పలనాడు జ్యోతి ఏప్రిల్ 2. క్రోసూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ 2025 కు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పాలిటెక్నిక్ ఉచిత శిక్షణ తరగతులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభంమైననదని ఆమె తెలిపారు. ఏప్రిల్ 4వ తేదీ ఉదయం 9:30గంటల నుండి మధ్యాహ్నం 1గం,, వరకు జరుగునని ఆమె చెప్పారు. విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్. రమాదేవి కోరారు. మరిన్ని వివరాలకు 911078803 నెంబరు కు సంప్రదించగలరు.

## తెనాలి లో భారీ శాంతి ర్యాలీ



తెనాలి( పలనాడు జ్యోతి) మార్చి 2 ప్రవీణ్ పగడాల మృతికి సంతాపముగా అన్ని క్రైస్తవ సంఘాలు కలిసి శాంతి ర్యాలీ ఈరోజు ఉదయం 9 గంటలకు చెంచుపేటలోని ఉమేష్ చంద్ర బొమ్మ దగ్గర నుంచి భారీ శాంతి ర్యాలీ బయలుదేరి మార్కెట్ సెంటర్, బస్టాండ్, సాకలిచెరువు గాంధీ చౌకు, టౌన్ చర్చి,ఆర్డీవో ఆఫీసు వరకు భారీ శాంతి ర్యాలీ జరిగినది. మండల పాస్టర్ అసోసియేషన్ కమిటీలు, సంగస్తులు,యువకులు,స్త్రీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కళారత్న అవార్డ్ గ్రహీత ప్రముఖ ఇంద్రజాలికులు మాధవరావును అభినందించిన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



కావలి పలనాడు జ్యోతి కావలి పట్టణానికి చెందిన ప్రముఖ ఇంద్రజాలికులు వేములపాటి మాధవరావుకు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పురస్కారం కళారత్న(హంస )అవార్డును రాష్ట్రముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియుసాంస్కృతిక శాఖమాత్యులు కందుల దుర్గేష్ లు ఆదివారం ఉగాది కార్యక్రమంలోఅందజేశారు. ఈ సందర్భంగా మాధవరావు తనను గుర్తించి అవార్డు అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖకు సహకరించిన శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసారు. అవార్డ్ తీసుకొని కావలికి వచ్చి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కలిసి వారికి అవార్డు చూపించి వారి మన్ననలు పొందడం జరిగిందని మాధవరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు ఆర్యవైశ్య సంఘం గౌరవఅధ్యక్షులు13వటిడిపిఇంచార్జ్ పోతుగంటి శ్రీకాంత్ పాల్గొన్నారు

## పట్టాలు తప్పిన నాగావళి ఎక్స్ ప్రెస్



విజయనగరం కోట:పలనాడు జ్యోతి: నాందేడు నుంచి సంబల్పూర్ వెళుతున్న 20810 నాగవళి ఎక్స్‌ప్రెస్ రైలు మంగళవారం ఉదయం విజయనగరం రైల్వే స్టేషన్ కు 11 గంటల 50 నిముషాలకు చేరుకుంది. 11 గంటల 59 నిమిషాలకు విజయనగరం నుంచి బయలుదేరిన నాగావళి ఎక్స్‌ప్రెస్ కాస్త దూరం లో హౌరా లైన్ %-% రాయపూర్ లైన్ డివైడ్ దగ్గర రాయిపూర్ లైన్ లో వెళుతున్న ట్రైన్ చివరి రెండు బోగీలు గాడ్ భోగి, జనరల్ బోగీలు పట్టాలు తప్పడంతో జనరల్ భోగి ఈ రెండింటి మధ్య ఇరుక్కుగా గాడ్ బోగి పూర్తిగా హౌరా లైన్ వైపు వెళ్ళిపోయింది. వెనుక గార్డు వైపు ఉన్న రెండు భోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో ఎవ్వరికీ ఎలాంటి గాయాలుకాకపోవడంతో అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే రైల్వే అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ రెండు భోగిల్లో ఉన్న వారిని అదే ట్రైన్ లో ఎక్కించి రెండు భోగిలను అక్కడే పక్కకు విడిచిపెట్టారు, మిగతా భోగిలతో ఉన్న ట్రైన్‌ను 1 గంట 59 నిమిషాలకు పంపడం జరిగింది. రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు.

## ప్రజల వద్దకు పాలనే - ప్రజాదర్బార్ - - మాగులూరి భానుప్రకాష్




పెదకూరపాడు పలనాడు జ్యోతి పాతికేళ్ల క్రితమే చంద్రబాబు నాయుడు విప్లవాత్మక ఆలోచనకు కార్యరూపమే ప్రజల వద్దకు పాలన. నేడు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజా దర్బార్' దానికి కొనసాగింపు.. సమస్యలు..ప్రజాప్రతినిధుల, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవటం మనందరి భాద్యత. మన వ్యక్తిగత, ఆర్థిక సమస్యలు గ్రామ సమస్యలు కాదు.. ఎన్నో దశాబ్దాలుగా.. అజ్ఞానం, చదువులేక, అవగాహనా లోపం వలన.. కొందరి స్వార్ధ ఆధిపత్య పోకడ వలన..అనేక వర్గాల ప్రజలు..గ్రామాలలో.. వర్గాలుగా..ఘర్షణలు, భేషజాలకు పోయి నష్టపోతున్నారు. తీరు మారాలి.. నిజాయితీ, జవాబుదారీతనం పెరగాలి.. అనుభవంగల రాష్ట్ర సమర్ధ నాయకత్వం, స్థానిక ప్రజా ప్రతినిధులతో నేడు పాలన సాగుతుంది.. ప్రజలు విజ్ఞులై గ్రామాభ్యుదయం కోసం, నలుగురికి జరిగే మంచికోసం కట్టుబడి ..గ్రామాలలో విద్య, వైద్య రంగాల సమస్యల పరిష్కారం కోసం నేరుగా ప్రజా ప్రతినిధులను, యంత్రంగాన్ని కలిసి పనిచేసే సమున్నత వెదికను అందించటమే ఈ కార్యక్రమం ఉద్దేశం.

## భారత ఉపరాష్ట్రపతి తో భేటీ అయిన బీద మస్తాన్ రావు యాదవ్



కావలి పలనాడు జ్యోతి భారత ఉపరాష్ట్రపతి మరియు రాజ్యసభ చైర్మన జగదీప్ ధన్కర్ తో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ పార్లమెంటులో ఉపరాష్ట్రపతి కార్యాలయంలో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లో అమలయ్యే అనేక అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు, పోలవరం ప్రాజెక్టు యొక్క పురోగతి, అమరావతిలో అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యమంత్రి కొత్తగా ప్రారంభించిన "పి4 మోడల్: మార్గదర్శి - బంగారు కుటుంబం" కార్యక్రమాలపై ఇరువురు చర్చించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దార్శనికత, పరిపాలన దక్షత కలిగిన నాయకుడని, ఆయన పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని ఉపరాష్ట్రపతి అన్నారు. ఉపరాష్ట్రపతి ఇచ్చిన సూచనలకు బీద మస్తాన్ రావు యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

## నిరుద్యోగుల పక్షాన డివైఎఫ్ఐ ర్యాలీ నిరసన




కడప :పలనాడు జ్యోతి: రాష్ట్ర ప్రభుత్వం కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నదని, పరీక్షల తేదీ ప్రకటించకుంటే నిరుద్యోగుల పక్షాన డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చలో విజయవాడకి పిలుపునిస్తామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం.చిన్ని, వీరనాల శివకుమార్ వెల్లడించారు. కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షల తేదీ ప్రకటించాలని కోరుతూ బుధవారం కడప లో నిరుద్యోగుల తో కలిసి మహావీర్ సర్కిల్ నుంచి ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. అనంతరం జయింట్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కానిస్టేబుల్ అభ్యర్థుల పట్ల కూటమి ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. అభ్యర్థులకు అరచేయిలో వైకుంఠం చూపిస్తుందన్నారు. 2022 లో ఇచ్చిన నోటిఫికేషన్ కు ఇంతవరకు కానిస్టేబుల్ పరీక్షలు నిర్వహించి పోస్టులు భర్తీ చేయలేదని అన్నారు. యువగలంలో నారా లోకేష్ అధికారం లోకి వచ్చిన 6 నెలలలో కోర్టు కేసులు క్లియర్ చేసి పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న ఇంతవరకు అతీగతీ లేదన్నారు. మాది మంచి ప్రభుత్వమని కార్యక్రమాలు చేసుకోవడం కాదని నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చినప్పుడే మంచి ప్రభుత్వం అవుతుందని చెప్పారు. లేకుంటే ముంచే ప్రభుత్వం అవుతుందని విమర్శించారు. తమ స్వలాభం కోసం సొంత ప్రయోజనాల కోసం కోట్లు ఖర్చుపెట్టి సుప్రీం కోర్టులో లాయర్ ఖర్చు పెట్టుకుని కేసులు వాయిదా తీసుకుంటారు కానీ నిరుద్యోగులకు సుప్రీం కోర్టులో కేసులు మాత్రం లాయర్ ని పెట్టి కేసు పరిష్కారం చూపే చర్యలు మాత్రం చేపట్టారు. ఇది ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. తక్షణమే సుప్రీం కోర్టులో ఉన్న కేసులు పరిష్కరించి పాత పద్ధతిలో రిజర్వేషన్ నిర్వహించి కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షల తేదీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసి చలో విజయవాడ సైతం పిలుపునిస్తామని హెచ్చరించారు.

## జిల్లా విద్యుత్ శాఖ లో అవినీతి తిమింగలం .... .మన్మధ రావుతో ప్రభుత్వానికి భారీ నష్టం.... ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా నేత బలిజేపల్లి..



కావలి పలనాడు జ్యోతి జిల్లా విద్యుత్ శాఖ ఆదాయానికి అక్రమ మార్గంలో గండి కొడుతున్న ఎ.ఇ.ఇ.మన్మధ రావు పై చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకు అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నేత బలిజేపల్లి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలోని విద్యుత్ శాఖలో రాపూరు లో సామాన్య హెల్పర్ గా విధులు చేపట్టిన సాధారణ వ్యక్తి మన్మధ రావు నేడు డివిజన్ స్థాయి అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ అనేక రకాలుగా శాఖను దోచుకున్న వైనం విద్యుత్ శాఖలో భారీ సంచలనం సృష్టించింది అని ఆయన పేర్కొన్నారు. శాఖలోని ఉద్యోగులను సహచర సిబ్బందిని ప్రజా నేతలను పక్కదారి పట్టించి కోట్ల రూపాయల దోచుకున్న వైనం పై అవినీతి నిరోధక శాఖ దృష్టి పెట్టాలన్న డిమాండ్లు భారీగా వెళ్లినట్టు పేర్కొన్నారు. ఆయన అవినీతి వ్యవహారాల్లో కలిగిరిలో 2010 నుంచి 16 లో దాదాపు 1200 అక్రమ వ్యవసాయ కనెక్షన్ల పేరుతో నాలుగు కోట్ల రూపాయలు స్వాహా చేసినట్టు సమాచారం ఉందని అన్నారు.ఆ తర్వాత 2017 నుంచి సంగం మండలంలో కూడా ఇదే రీతిలో ఆయన దోపిడీ కొనసాగినట్లు ఫిర్యాదులు ఉన్నాయని ఆరోపించారు. బోగోలు లో 93 వర్క్ ఆర్డర్లకు సంభందించి చేసిన అక్రమాలపై రికార్డులు గల్లంతు చేసిన ఘనత కూడా దక్కిందని అన్నారు. మర్రిపాడు ఎస్.ఎస్ లో ఒక వి సిడి బ్రేకర్ పెట్టకుండానే బిల్లు పంపించి విద్యుత్ శాఖను దోపిడీ చేసినట్లు విచారణ లో తేలగా రికవరీ గా కొంత నగదు కూడా చెల్లించాడని వెంకటేశ్వర్లు ఆరోపించారు. మర్రిపాడు కెనాల్ వద్ద కనెక్షన్ల పేరుతో 10 లక్షల పైగా స్వాహా చేసినట్లు సమాచారం దీనిపై ఫిర్యాదుతో ఉన్నతాధికారులు నివేదికను తయారు చేసి పెట్టగా స్థానిక సబ్ ఇంజనీర్ ను భయాందోళన కు గురిచేసి ఆ రికార్డులన్నీ వర్షంలో తగలబెట్టిన వైనం విద్యుత్ శాఖ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. నెల్లూరు టౌన్ ఈస్ట్ ఒన్ లో ఉండి అపార్ట్మెంట్ లకు ట్రాన్స్ఫర్లు ఏర్పాటు లో భారీగా దోచుకున్నారని ఆరోపించారు. దగదర్తి ఏర్ పోర్ట్ స్థలంలోని ట్రాన్స్ఫర్ లు అన్నీ నిబంధనలకు విరుద్ధంగా సంగంకు తరలించి సొమ్ము చేసుకున్నార నే ఆరోపణలు ఉన్నాయి అన్నారు. విద్యుత్ శాఖ ఏర్పాట్లపై భారీగా అవినీతికి పాల్పడినట్లు అధికారులు నిర్వహించే రికార్డులు కూడా కాల్చివేసి గల్లంతు చేసిన ఘనత ఈయనకే దక్కింది, విధులు నిర్వహించిన వివిధ ప్రాంతాలలో మెటీరియల్ గల్లంతుతో పాటు పలు కుంభకోణాలకు పాల్పడిన ఈయన ప్రస్తుత పరిస్థితి హోదా చూస్తే విద్యుత్ శాఖ మంత్రి కూడా ఆ విధంగా ఉండటం అనేది జిల్లాలో సిబ్బంది నోళ్ల మీద నానుతోందని వెంకటేశ్వర్లు ఆరోపించారు.. ప్రస్తుతం జిల్లాలో ఒకే డివిజన్ లో ఎక్కువ సంవత్సరాలు విధులు నిర్వహిస్తూ ఉంటూ అధికార పార్టీ నాయకులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తూ హవా సాగిస్తున్న ఈయన అవినీతితో జిల్లా విద్యుత్ శాఖ కుదేలవుతున్న విషయంపై రాష్ట్ర ఉన్నతాధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ నేతలతో అనుబంధం సాగిస్తూ వారి పనులను పూర్తి చేస్తూ విద్యుత్ శాఖ అధికారిగా ఈయన చేస్తున్న అవినీతి వ్యవహారాలకు నేటి చంద్రబాబు ప్రభుత్వం అయినా చెక్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈయన అవినీతి వ్యవహారాల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సాక్షాత్తు సి.యమ్.డి సమావేశంలో ఆదేశించినా అమలు కాలేదని మన్మధ రావు వ్యవహారాన్ని విజిలెన్స్ వారు ఏసిబి వెలికి తీసి విద్యుత్ శాఖ ఆదాయానికి గండి పడకుండా చేయాలని, రైతుల వద్ద వసూలు చేసినదంతా కక్కించాలి అని రైతుసంఘం జిల్లా నేత వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

## లైఫ్ స్కిల్స్ కు ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక పాఠశాల వివేకానంద స్కూల్




పలనాడు జ్యోతి పిడుగురాళ్ల పిడుగురాళ్ల పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఎదురుగా గల వివేకానంద పాఠశాలలో రామకృష్ణ మాస్టర్ మిగిలిన స్కూల్స్ కు బిన్నంగా విద్యార్థుల యొక్క భవిష్యత్ ను దృష్టి లో ఉంచుకొని లైఫ్ స్కిల్స్ ను నేర్పించటం అభినందనీయం.మాస్టర్ గారికి ఉన్న తపన ఏ స్థాయి లో ఉంది అంటే స్లో లెర్నర్ ను కూడా మాక్ అసెంబ్లీ లో పార్టిసిపేట్ చేయించి ఇంగ్లీష్ లో చక్కగా మాట్లాడించటం ఆవిష్కార్ ద్వారా రకరకాల స్కిల్స్ ను ప్రోత్సహించి ఆవిష్కర్త లను తయారు చేయటంలో ఆయనకు ఆయనే సాటి. అలాగే ఆవిష్కార్ లో సైతం నర్సరీ నుండి 10 వ తరగతి వరకూ ప్రతి ఒక్క విద్యార్థిని పార్టిసిపేట్ చేయించి ఇంగ్లీష్ మరియు తెలుగు లో చక్కగా వివరణ ఇవ్వడం అద్భుతం. ప్రొఫెషనల్ స్కిల్స్ లో భాగంగా విద్యార్థులను సబ్ రిజిస్ట్రార్ గా,బ్యాంకు మేనేజర్ గా మున్సిపల్ కమిషనర్ గా మొదలైన విభాగాలలో యాక్ట్ చేయించిన విధానం అందరికి ఆశ్చర్యం కలిగించింది.లీడర్ షిప్ క్వాలిటీస్ ను డెవెలప్ చేయించే విధానం అందరినీ అబ్బుర పరిచేలా చేస్తుంది అనటంలో ఏ మాత్ర0 సందేహం లేదు.కమ్యూనికేషన్ స్కిల్స్ ను నర్సరీ స్థాయి నుంచే అభివృద్ధి చేయాలని రామ కృష్ణ మాస్టర్ గారి ఆలోచనకు హ్యాట్సాఫ్ కాంపిటీటివ్ స్కిల్స్ లో మాస్టర్ గారికి పెట్టింది పేరు అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.లాజికల్ / రీజనింగ్ స్కిల్స్ కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది మాత్రం రామకృష్ణ మాస్టర్ ఒక్కరేనని చెప్పటం లో ఏ మాత్రం అతిశయోక్తి కాదు. సామాజిక అవగాహనలో భాగంగా అనేక ఆక్టివిటీస్ ను పరిచయం చేసి సోషల్ మీడియా వేదికగా అనేక విషయాలను షేర్ చేయటం మనం అందరం చూస్తూనే ఉన్నాం కదా. ఆల్ రౌండ్ డెవలప్మెంట్ తో నడిచే ఏకైక విద్యాసంస్థ వివేకానంద మాత్రమే.

## గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ లో ఉచిత పాలీసెట్ కోచింగ్



గుడ్లవల్లేరు (కృష్ణా) : గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ లో ఏ ఏ ఎన్ ఎం అండ్ వి వి ఆర్ ఎస్ ఆర్ పాలిటెక్నిక్ పాలిసెట్-2025 పాలిసెట్ ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు. ఈ శిక్షణ ఏప్రిల్ 3, 2025 నుండి ప్రారంభమౌతుంది కావున పదో తరగతి పరీక్షలు రాసిన గుడ్లవల్లేరు పరిసరప్రాంత విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోగలరు. ముందుగా నమోదు చేసుకున్న విద్యార్థులకు మాత్రమే శిక్షణలో పాల్గనే అవకాశం ఉంటుంది. ఈ శిక్షణలో గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం వంటి ముఖ్య విషయాలపై పాఠాలు బోధించబడతాయి. అలాగే, ప్రతి విద్యార్థికి అర్థమయ్యేలా అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇవ్వబడును, స్టడీ మెటీరియల్ కూడా అందించబడుతుంది. ఈ శిక్షణా కార్యక్రమం గురించి మరిన్ని వివరాలను తెలుసుకోవాలంటే మా కళాశాలకు వచ్చి వివరాలు తెలుసుకోవచ్చని లేదా ఫోన్ నంబర్లలో సంప్రదించవలెనన్న 7997508931, 7997132636 ఈ నంబర్లకు ఫోన్ చేయగలరు. పాలిటెక్నిక్ విద్య ద్వారా విద్యార్థులు పిన్న వయస్సులోనే ఉపాధి అవకాశాలు పొందవచ్చని, కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ భవిష్యత్తు కోసం పాలిసెట్ ప్రవేశ పరీక్షకు సన్నద్ధం కావాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీ ఎన్.రాజశేఖర్ గారు తెలియజేసారు. అదేవిధంగా పాలిసెట్ 2025 ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 30, 2025న రాష్ట్రవ్యాప్తంగా 61 పట్టణాలలోని 410 పరీక్ష కేంద్రాలలో నిర్వహించబడుతుంది.

# సెంట్రల్ డెల్టాకు గుండెకాయ లొల్ల లాకుల సిస్టమ్

## వాటి ఆధునికీకరణకు అందరూ కృషి చేయాలి

### నియోజకవర్గ డిస్ట్రిబ్యూటరీ,సాగునీటి సంఘాల సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు

### సమావేశంలో పాల్గొన్న డీసీ చైర్మన్ గుబ్బల,వైస్ చైర్మన్ కరుటూరి,ఇరిగేషన్ అధికారులు,కమిటీల చైర్మన్ లు

అంబేద్కర్ కోనసీమ జిల్లా : పలనాడు జ్యోతి:పలనాడు జ్యోతి:లో ఆనాడు అపరభగీరథుడు కాటన్ మహాశయుడు నిర్మించిన లొల్ల లాకుల సిస్టమ్ గుండెకాయ లాంటిదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు.ఆత్రేయపురం లొల్ల లాకుల వద్ద ఏర్పాటు చేసిన వాటర్ డిస్ట్రిబ్యూటరీ,సాగునీటి సంఘాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామికంగా అభివృద్ధి లేని మన జిల్లా వాసులంతా వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్నామని అన్నారు.సాగునీటిపై ఆధారపడి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవడం ప్రధానమైన లొల్ల లాకుల ఆధునీకరణ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,సంబంధిత శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు ను ప్రత్యేకంగా కోరడం జరిగిందని,మన జిల్లా ఇంచార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఇందుకు పూర్తి సహకారం అందిస్తున్నారని చెప్పారు.తద్వారా వ్యవసాయం అభివృద్ధి చెందితే రైతులు బాగుపడతారని అలాగే రైతాంగం పై ఆధార పడిన అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందన్నారు.అలాగే మరో ప్రక్కన టూరిజంకు అనువుగా ఉన్న ప్రాంతాలు మన కోనసీమలో చాలా ఉన్నాయని ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని కూడా ముఖ్యమంత్రిని ఆయా శాఖ మంత్రిని కోరడం జరిగిందని అందుకు అనుగుణంగా అడుగులు కూడా పడుతున్నాయని వివరించారు. ఈ అభివృద్ధి కోసం నా వంతు సంపూర్ణ కృషి చేస్తానని అలాగే రైతుల సమస్యల పట్ల కమిటీల చైర్మెన్ లు పని చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు సూచించారు.జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,గోదావరి సెంట్రల్ డెల్టా చైర్మెన్ గుబ్బల శ్రీనివాస్,వైస్ చైర్మెన్ కరుటూరి



నరసింహారావు,ఆకుల రామకృష్ణ,కేవీ సత్యనారాయణ రెడ్డి,ఇరిగేషన్ అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఇటీవల కొత్తపేట నియోజకవర్గంలో చైర్మెన్ లుగా ఎన్నికైన అందరినీ సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంకల్పం సేవలు అభినందినీయం. కడియం సిఐ వెంకటేశ్వరరావు.

రాజమహేంద్రవరం జిల్లా: పలనాడు జ్యోతి: మానవసేవే మాధవ సేవని తలుస్తూ కుల మతాలకు అతీతంగా తన పర బేదం లేకుండా అందరికీ తమకున్నంతలో సేవాలందిస్తూ మరోపక్క సామాజిక సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ సామాజిక బాధ్యతలు నిర్వహిస్తున్న సంకల్పం సేవాసంస్థ సేవలు అభినందనీయమని కడియం సిఐ ఏ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కడియం మండలం కడియపులంక సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సంకల్పం ఆధ్యర్యంలో రాజమండ్రి సంజీవిని బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు. ఈ శిబిరాన్ని కడియం సీఐ అల్లు వెంకటేశ్వరరావు, సంకల్పం వ్యవస్థాపకులు యడ్ల వరప్రసాద్, గంధం శంకర్, సత్య, భానుశ్రీ, సూరిబాబులు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మనం చేసే రక్తదానం మరొకరికి ప్రాణాన్ని



నిలుపుతుందని, హెల్మెట్ ధరించడం ద్వారా స్వీయ రక్షణతో ప్రాణం కాపాడుతుందని పేర్కొన్నారు. అలాగే రక్త దాతలకు హెల్మెట్లుతో పాటు ప్రశంసా పత్రం, సేవా పథకం అందించడం ఆలోచించదగ్గ విషయమని వాటిని సమాకూర్చిన తాడాల వీరబాబు జ్ఞాపకార్థం ఆయన తల్లిదండ్రులు తాడాల వెంకట రమణ, సూర్యకుమారిలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందించారు. హరిత సంకల్పం అధ్యక్షులు గాధ నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ సంకల్పం సేవా సంస్థ ద్వారా ఇప్పటి వరకూ సుమారు 7,200 యూనిట్ల రక్తాన్ని సేకరించి, వివిధ బ్లడ్ బ్యాంక్ లకు అందించడం జరిగిందన్నారు. శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసిన దాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడియం ఎస్సై దుర్గాప్రసాద్, గ్రామ సర్పంచ్ పాటంశెట్టి రాంజీ, నర్సరీ అసోసియేషన్ అధ్యక్షులు రత్నం అయ్యప్ప, మాజీ అధ్యక్షులు మల్లు పోలరాజు, బొరుసు సుబ్రహ్మణ్యం, గెడ్డం శివ, ఆకుల భాస్కరరావు, తిరుమల హరి, వారా దొరబాబు, పుల్లా బ్రదర్స్, నర్సరీ అసోసియేషన్ సభ్యులు, సంకల్పం టీం సభ్యులు పాల్గొన్నారు.

# సాకులతో వాయిదాలు వేసే ప్రభుత్వం కాదు – ఠంచనుగా పెన్షన్ ఇచ్చే కూటమి ప్రభుత్వం

## లొల్ల గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు

అంబేద్కర్ కోనసీమ జిల్లా : పలనాడు జ్యోతి: వృద్ధులకు,వితంతువులకు ప్రతి నెలా ఒకటవ తేదీన ఆరంభించాలని వుండగా గత జగన్ ప్రభుత్వం సాకులతో వాయిదాలు వేసిన దాఖలాలు ఉన్నాయని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాకులు కాకుండా ఠంచనుగా పెన్షన్లు ఇస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.ఆత్రేయపురం లొల్ల గ్రామంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలా సాకులు చెప్పడం లేదని ఒకటవ తేదీన సెలవు రోజు వస్తే ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు.అలాగే ఈ నెలకు బ్యాంకులకు వరుసగా సెలవులు రావడంతో ఒకటవ తేదీన పెన్షన్ల పంపిణీ కి అడ్డు లేకుండా 29 వ తేదీనే పెన్షన్ల సొమ్మును ఆయా అధికారులకు అందించారని గుర్తుచేశారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని చెప్పారు.తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసమే పనిచేస్తోందని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాయల జగన్నాధం, లొల్ల రామం,కల్లూరి పుత్ర సాయిరాం, మెడిద సత్తిపండు



మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ బ్యాంక్‌లు సర్‌చార్జ్ పేరిట చేసే దోపీడిని అరికట్టాలి

## దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి

కావలి పలనాడు జ్యోతి: జాతీయ బ్యాంక్‌లు సర్‌చార్జ్ పేరిట చేసే దోపీడిని అరికట్టాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. ఆర్‌డిఓ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించి ఆర్‌డిఓ వంశీ కృష్ణకు వినతిపత్రం అందచేసారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి న్యాయం చేస్తానని తెలిపారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ ఇటీవల జాతీయ బ్యాంక్‌లు సర్‌చార్జ్‌ల పేరిట దళిత గిరిజన బడుగువర్గాలను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నాయని తలిపారు. ఒకప్పుడు జాతీయ బ్యాంక్‌లు పేదవారికి రుణాలు ఇచ్చి ఇందిరగాంధీ సాయంతో ఎంతో మంది బడుగు వర్గాలు అభివృద్దికి చేయూతనిచ్చాయని తెలిపారు. అలాంటి బ్యాంక్‌లు ఇప్పుడు దోపిడీ కేంద్రాలుగా మారాయని తెలిపారు. మూడుసార్లు గాని ఏటిఎం ద్వారా డబ్బులు తీసుకొన్న తర్వాత ఆపైన అలాంటి లావాదేవీలకు 50రూపాయిలు కట్ చేస్తున్నారని



తెలిపారు. సంవత్సరం నుండి ట్రాన్‌సెక్షన్ జరగడం లేదని సంవత్సరానికి వెయ్యి రూపాయిల లెక్కన కట్ చేస్తున్నారని తెలిపారు. ఉపాధి కూలీల డబ్బులు బ్యాంక్‌లో పడితే సగానికి సగం ఇస్తున్నారని తెలిపారు. అలాగే గ్యాస్ సబ్సిడీ డబ్బులు కూడా బ్యాంక్‌లు కట్ చేసుకుంటున్నాయని తెలిపారు.పేదవారు బతికే పరిస్థితి లేకుండా బ్యాంక్‌లు దోపిడీ చేస్తున్నాయని తెలిపారు. ఈసంవత్సరానికి 2024–25కు గాను 96వేల కోట్లు సర్‌చార్జ్‌ల పేరిట వసూలు చేసి పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలకు ఇస్తున్నారని తెలిపారు. వారు డబ్బులు ఎగొట్టి ఇతర దేశాలలో ఉంటున్నారనితెలిపారు. పెద్దపెద్ద పారిశ్రామిక వేత్తలు కింగ్ విషర్, వీడియోకాన్ లాంటి సంస్థలకు ఇచ్చి ఇంగ్లాడ్, ఫిన్‌లాండ్, థాయిలాండ్‌లో వారు అమ్మాయిలతో జల్సాలుగా తిరుగుతున్నారని తెలిపారు. కాకులను కొట్టి గద్దలకు వేస్తున్నారని తెలిపారు. ఒక పక్క ప్రైవేటు బ్యాంక్‌లు, తండల వ్యాపారస్తులు ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. సర్‌చార్జ్‌లను రద్దు చేయాలని దోపిడీలను అరికట్టాలని కోరారు.జరుగుమల్లి విజయరత్నం,చౌటూరి లక్ష్మయ్య, నాగబోయిన భాస్కర్, ఎం లక్ష్మి నర్సు, జెడ్డా వాసు, ఆలూరి బ్రహ్మయ్య, ఇంకా అనేక మంది పాల్గొన్నారు.

# మా గిరి గ్రామాలకు కరెంటు ఇవ్వండయ్యా..!

దేవరపల్లి (అనకాపల్లి) :పలనాడు జ్యోతి: దేవరపల్లి మండలంలోని చింతలపూడి పంచాయతీ శివారు గ్రామాలైన కొక్కులబంద, జారురాయి కొత్త వలస పివిటిజి ఆదివాసీ గిరిజన గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ మంగళవారం అదే గ్రామంలో గిరిజనులు అడ్డకాలు టోపీలు పెట్టుకొని మోకాళ్ళపై కూర్చొని చేతులు జోడించి నిరసన తెలిపారు. వీరికి మద్దతుగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.టి. దొర నిరసనలో పాల్గొని మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికీ గిరిజన గ్రామాలకు కరెంటు లేక పోవడం చాలా దుర్మార్గమైన పరిస్థితి అని అన్నారు. సుమారు రెండు గ్రామాలు కలిపి ఏడు కుటుంబాలుగా నివసిస్తున్నారని తెలిపారు. జనాభా ప్రాతిపదికన 20 కుటుంబాలవారు నివసిస్తున్నారని అన్నారు. చదువుకునే పిల్లలు ఏడుగురు పిల్లలు ఉన్నారని తెలిపారు. ఈ గ్రామాలకు కరెంటు సౌకర్యం కల్పించాలని అనేకసార్లు ఫిర్యాదు చేసారని, విద్యుత్ సౌకర్యం లేకపోవడం వలన పాములు అడవి జంతువుల భయంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తమ గ్రామాలకు తాతలు మారినా ముత్తాతలు మారినా గిరిజన గ్రామ ప్రజల బతుకులు మారటం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఈ గిరి శిఖర గ్రామాలకు కరెంట్ సౌకర్యం కల్పించాలని కోరారు. సమస్య పరిష్కారం చేయకపోతే జిల్లా కలెక్టర్



దగ్గరికి వెళ్లి తమ గిరిజన గ్రామాలకు సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో బోయిన రామన్న, పాలక అన్నయ్య, పాతబోయిన బుచ్చన్న, పాలి పెదగంగులు, పాలు సన్యాసిరావు, కొర్ర డోంబు, కిలో శివరాజ్ అదికసంఖ్యలో గిరిజనులు మహిళలు పాల్గొన్నారు.

# గొంతెండిపోతోంది.. పట్టించుకోరా?

దేవరాపల్లి: పలనాడు జ్యోతి: మండలంలోని వాలాబు గిరిజన పంచాయతీ శివారు కొత్తూరు, కెటిపాలెం గ్రామాల్లో నెల రోజులుగా తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సోమావరం స్థానిక గిరిజన మహిళలు కుళాయిల వద్ద ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, రెండు గ్రామాల్లో సుమారు 20 కుటుంబాల గిరిజనులు జీవనం సాగిస్తున్నారని, అయితే, రెండు గ్రామాల కుళాయిలకు తాగునీటిని సరఫరా చేసే పైపులైను నుంచి నీరు రాక పోవడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో వేరొకరి పామాయిల్ తోటలో బోరు నీరు వదిలనప్పుడు అక్కడ నుంచి తెచ్చుకుంటున్నామని వాపోతున్నారు.పామాయిల్ తోట రైతు నీరు వదలకపోతే, ఆరోజుకు ఇబ్బందులు పడక తప్పడం లేదని ఆవేదన చెందుతున్నారు. వేసవి కావడంతో నీటి అవసరాలు పెరిగాయని, అయితే నెలరోజులుగా నీరు మాత్రం అందక నానా అవస్థలు పడుతూ, సంబంధిత అధికారులకు, సిబ్బంది మొరపెట్టుకున్నా



పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సౌకర్యం కల్పించాలని వేడుకుంటున్నారు.

# పి-4 వల్ల పేదలకు ఒరిగేదేమీ లేదు : అంబటి

గుంటూరు :పలనాడు జ్యోతి: సిఎం చంద్రబాబు ప్రచార ఆర్భాటమే గాని ప్రజలకు ఒరగబెట్టేదేమీ లేదని మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. గుంటూరులోని తన కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అధికారంలోకి వస్తే సంపద సృష్టించి పేదలకు పంచుతానని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు కొత్తగా పి-4 అంటూ మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో 1.40 కోట్ల కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నాయని, ఇందుకు బియ్యం కార్డులే సాక్ష్యమని, వీరందరినీ ఆదుకోవడానికి ఆదాయపన్ను కడుతున్న 8.65 లక్షలమంది సహకరించాలని చంద్రబాబు కోరడం విడ్డూరంగా ఉందని అన్నారు. 2014-19 మధ్య కాలంలో కూడా ఉన్నతాధికారులు, ధనికులను గ్రామాలను దత్తత తీసుకుంటున్నారని పెద్ద ఎత్తున ప్రచార ఆర్భాటం చేసినా ఆచరణలో ఎక్కడా ఎవ్వరూ దత్తత తీసుకుని అభివృద్ధి చేయలేదని చెప్పారు. ఇప్పుడు పేదలను ఆదుకునే పేరుతో పి-4 అంటూ పారిశ్రామిక వేత్తలను, కాంట్రాక్టర్లను పిలిపించి హడావుడి చేయడం తప్ప ప్రజలకు జరిగేదేమీ ఉండదన్నారు. ఎన్నికల మేనిఫెస్టో, సూపర్-6 పథకాలను ఎగ్గొట్టేందుకు ఈ హడావుడి చేస్తున్నారని ఎద్దేవ చేశారు.



# ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కలెక్టరు కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ఆద్వర్యంలో ధర్నా

## ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి దృష్టికి జిల్లా సమస్యలు తీసుకెళ్లి పరిష్కారం చేస్తాం

## సిపిఎం పార్టీ నాయకులు సీతారాం మాల్యాద్రి






అమలాపురం పలనాడు జ్యోతి: ఏప్రియల్:పచ్చని కోనసీమలో తాగునీటి సమస్య దురదృష్టకరమని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మంతెన సీతారామ్, ఆంధ్ర మాల్యాద్రి లు అన్నారు. మంగళవారం డా. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సి.పి.ఎం పార్టీ డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాధితులతో కలసి ధర్నా చేపట్టారు.గత మార్చి 25 నుండి 28 వరకూ ప్రజా చైతన్య యాత్ర పేరుతో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు సైకిల్ యాత్ర నిర్వహించారని తెలిపారు.ఈ సందర్భంగా అమలాపురం పట్టణం, అమలాపురం రూరల్ మండలం, ఉప్పలగుప్తం, అల్లవరం, ముమ్మిడివరం మండలాల్లో ఈ ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారని వారు తెలిపారు. ఈ సైకిల్ యాత్రలో జిల్లా వ్యాప్తంగా అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, ఈ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమస్యలు వివరించి పరిష్కారం దిశగా కృషి చేస్తామని వారు తెలిపారు.జిల్లాలో భూస్వాములు ఆక్రమణలో ఉన్న లక్షలాది కొబ్బరి చెట్లు పేదలకు పంచాలని పేదలందరికీ ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని జగనన్న కాలనీలు లే-అవుట్లు మెరక చేయాలని,టిడ్కో ఇళ్ళ రుణాలు బలవంతపు వసూళ్ళు ఆపాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేసారు.వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పనులు 200 రోజులు చెప్పాలనీ రూ.600/- వేతనం ఇవ్వాలని మత్స్యకార గ్రామాల సమస్యలు పరిష్కరించాలి, బోడసకుర్రు, పల్లిపాలెంలో రిటైనింగ్ వాల్ నిర్మించాలని అర్హులైన వారికి మత్స్యకార భరోసా చెల్లించాలని దళిత గ్రామాలలో మౌళిక వసతులు కల్పించాలని స్మశాన వాటికలకి రాష్ట్ర ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసి ఇవ్వాలని గ్రామాలకు ఆనుకుని ఉన్న మద్యం షాపులు, బెల్ట్ షాపులు తొలగించాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి రూ.50,000/- ఎకరాకు రుణం ఇవ్వాలి రైతులకు సాగు నీరు శివారు ప్రాంతాలకు కూడా అందించాలని ఒ.ఎన్.జి.సి మరియు ఆయిల్ కంపెనీల కాలుష్యాన్ని అరికట్టాలని సి.యస్.ఆర్. నిధుల ద్వారా గ్రామాల అభివృద్ధి చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వర రావు మాట్లాడుతూ అక్రమ ఆక్వా చెరువులను అరికట్టాలని ఆక్వా కాలుష్యాన్ని నియంత్రించాలని కామనగరువులో ప్రభుత్వం మెడికల్ కాలేజీని ప్రభుత్వ ఆధీనంలో నడపాలని అక్కడ ఇల్లు కోల్పోతున్న పేదలకు 50లక్షల నష్టపరహారం ఇవ్వాలని వారికి ప్రతి కుటుంబానికి ఇల్లు ఇళ్లస్థలం నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లాలో రైల్వే లైన్ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని కొటిపల్లి - ముక్తేశ్వరం రేవు పై వంతెన నిర్మాణం చేపట్టాలని అమలాపురం పట్టణం ట్రాఫిక్ ను నియంత్రించాలని అదనంగా ఎర్రవంతెన, ఈదరపల్లి ,నల్ల వంతెనల వద్ద బ్రిడ్జిల నిర్మాణం చేయాలని డిమాండ్ చేసారు. కోనసీమలో కొబ్బరి ఆధారిత పరిశ్రమలు చేపట్టాలని ఆయిల్ రిఫైనరీ కంపెనీలను ఏర్పాటు చేయాలని తదితర ప్రధానమైన సమస్యలు పరిష్కారం ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి దుర్గాప్రసాద్ ఎన్ బలరాం కె కృష్ణవేణి జిల్లా నాయకులు పితల రామచంద్రరావు శ్రీరామ్మూర్తి భాస్కరరావు పి శివ బీర వెంట్రావు మరియు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# సంపాదకీయం

## 'శ్రీమంతుడు'!

పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్‌నర్‌షిప్ (పి-4) విధానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం ఉగాది పండగ రోజున ప్రారంభించారు. 'స్వర్ణాంధ్ర విజన్-2047' లక్ష్య సాధనకు పి-4 ఒక తిరుగులేని ఆయుధంగా ఘంటాపథం చేశారు. ఆగస్టు 15కు ఒక రూపం తీసుకొచ్చి వచ్చే ఉగాది రోజున పి-4 ప్రగతిని ప్రజల ముందుంచుతామన్నారు. 'విజన్' సాకారం కోసం కూటమి ప్రభుత్వం నిర్దేశించుకున్న పది సూత్రాల్లో సున్నా స్థాయికి పేదరిక నిర్మూలన (జీరో పావర్టీ) ఒకటి. కాగా 2047 వరకు ఆగకుండా 2029 నాటికే జీరో పావర్టీ టార్గెట్‌ను చేరేందుకు రూపొందించామంటున్న పాలసీ పి-4. సమాజంలో పైస్థాయిలో సంపన్నులుగా ఉన్న పది శాతం మంది చేయూత ద్వారా సొసైటీలో అట్టడుగున కటిక దరిద్రంలో మగ్గుతున్న ఇరవై శాతం మందిని ఆర్థికంగా పైకి తీసుకురావడమే తాము కనిపెట్టిన కొత్త విధాన సారాంశంగా సర్కారు ఊదరకొడుతోంది. డబ్బులు సంపాదించిన పారిశ్రామిక, విద్య, వ్యాపార, వాణిజ్య రంగాల్లోని ప్రముఖులు పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలని పిలుపునిచ్చింది. పేదలను అక్కున చేర్చుకునే సంపన్నులను మార్గదర్శకులుగా, లబ్ధి పొందే పేదలను బంగారు కుటుంబాలుగా పేర్కొంది. ప్రభుత్వం పేదలకు పథకాలిస్తే, ధనికులు వారికి కెరీర్‌పై మార్గదర్శనం గావించి ప్రయోజకులను చేయాలంటోంది. ఇవన్నీ వింటుంటే చంద్రబాబు మొదట్లో ప్రవేశపెట్టిన జన్మభూమి, కొన్నేళ్ల కిందట వచ్చిన 'శ్రీమంతుడు' సినిమాతో పి-4కు పోలిక కనిపిస్తుంది.

పేదలకు ధనికులు సహాయ పడాలన్న కాన్సెప్ట్ బానే ఉన్నా ఆ 10 శాతం మంది సంపన్నులను ఈ 20 శాతం మంది పేదలను గుర్తించడం ఎలా? పన్ను చెల్లింపులను బట్టి ధనికులను గుర్తిస్తారేమో! ఇ.డి, సిబిఐ, డిఆర్‌ఐ వంటి దర్యాప్తు సంస్థల వద్ద కూడా సంపన్నుల సమాచారం దొరికే అవకాశం ఉండవచ్చు. ఇకపోతే పేదల గుర్తింపునకు సర్కారు పెద్ద ప్రశ్నావళిని తయారు చేసి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో సర్వే చేయించింది. సర్వే అధికారులకు విశేషాధికారాలిచ్చింది. అధికారులు తమ విచక్షణ ప్రకారం టి.వి. ఉందని, కారుందని, పక్కా భవనం ఉందని, భూములున్నాయని రాసేసుకోవచ్చు. ఇదే కొలబద్ద అయితే చాలా మంది పేదలు దారిద్ర్యరేఖను దాటేసి ఉన్నత స్థితికి చేరతారు. ధనికుల దత్తత వలన లాభపడటమేమోగాని, ఉన్న రేషన్ కార్డుకు, పింఛన్లకు, ఇతర ప్రభుత్వ పథకాలకు ఎసరొస్తుందేమోనని పేదలు బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం రేషన్ బియ్యం పెద్ద ఎత్తున పక్కదారి పడుతున్నాయన్న వంకతో రేషన్ బియ్యం తింటామనే వారికే కార్డులిస్తామంటోంది. అటు మోడీ ప్రభుత్వమేమో, నగదు బదిలీ పాట పాడుతోంది. ఈ తరుణంలో బిజెపి భాగస్వామ్యం కలిగిన టిడిపి కూటమి ప్రభుత్వం వల్లిస్తున్న పి-4 లక్ష్యం నమ్మశక్యం అనిపించదు.

అక్కడి వికసిత్ భారత్ ఇక్కడి స్వర్ణాంధ్ర విజన్ రెండూ కార్పొరేట్ల విచ్చలవిడి దోపిడీకి అనుకూలించేవే. ఒకవైపు కార్పొరేట్ల లాభాల కోసం విధానాలు రూపొందించి మరోవైపు ఆ కార్పొరేట్లనే పేదరిక నిర్మూలన కోసం ముందుకు రావాలనడం బస్సులో పర్సు కొట్టేసిన వ్యక్తే తిరిగి పర్సు పోగొట్టుకున్న వానికి టిక్కెట్ కొనివ్వడం వంటిది. అదాని-సెకి విద్యుత్ సరఫరా ఒప్పందాన్నే తీసుకుంటే ప్రజల నుంచి లక్షల కోట్లను అదనంగా దండుకొని, తిరిగి అదే అదానీ నాలుగు పేద కుటుంబాలను దత్తత తీసుకుంటే లెవల్ అయిపోతుందా! కేంద్రంలో బిజెపి వచ్చాక కార్పొరేట్లకు విధించే పన్నుల శాతం అంతకంతకూ తగ్గుతోంది. ఆ మేరకు ప్రభుత్వానికి లక్షల కోట్ల పన్ను ఆదాయానికి గండి పడుతోంది. కట్టాల్సిన ట్యాక్స్‌లోనూ లక్షల కోట్లు ఎగవేతలే. బ్యాంకుల్లో లక్షల కోట్ల కార్పొరేట్ల రుణాలు మాఫీ అవుతున్నాయి. కార్పొరేట్లకు సహజ వనరులు, ప్రాజెక్టులు, ప్రభుత్వ ఆస్తుల ధారాదత్తం సరేసరి. బిజెపికి కార్పొరేట్లు వందల వేల కోట్ల విరాళాలిచ్చాయని ఎన్నికల బాండ్ల ఉదంతంతో బహిర్గతమైంది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ వంటివి సైతం ట్యాక్సులు ఎగ్గొట్టడానికే. అలాంటిది కార్పొరేట్లతో పేదల అభ్యున్నతిని ఆశించడం మైసూర్ బజ్జీలో మైసూర్‌ను వెతుక్కున్నట్లే! పి-4 విధానపత్రంలో ప్రజలు తమ భూములను, ఆస్తులను కంపెనీలకు అద్దెకు, లీజుకు ఇవ్వడంగా చెప్పబడింది. పేదలకు ఒక వేళ కలిగినా అవి నామమాత్రపు ప్రయోజనాలే. పేదలను బిచ్చగాళ్లగా తయారు చేస్తుంది. ప్రభుత్వ చిత్తశుద్ధి, బడ్జెట్ వ్యయంతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నది ప్రపంచ అనుభవం.

## ప్రజా సమస్యలపై తక్షణమే పరిష్కారం కోసం కృషి

### ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే సత్యానందరావు



రావులపాలెం పలనాడు జ్యోతి ఏప్రిల్ 2 :నియోజకవర్గంలో ప్రజలు వారి సమస్యలను నేరుగా తమ దృష్టికి తేవాలని సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో వద్ద ఈరోజు ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులు సంప్రదించి సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వములో ప్రజా సమస్యలకే పెద్దపీట వేస్తున్నామని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా వారి సమస్యలను తెలపవచ్చని తక్షణమే చర్యలకు ఆదేశాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని, సమస్యలు పరిష్కారం వెంటనే జరుగుతుందని తెలిపారు. సమస్యలు పరిష్కరించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఈ ప్రజా దర్బార్ కు అధిక సంఖ్యలో ప్రజల వచ్చి సమస్యలపై వినతలు అందజేశారని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, చిలువూరి సతీష్ రాజు,మెర్ల గోపాలం, కాస సాగర్, సాధనల శ్రీను మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మనసులో మాట

## గంగ ఘనత వీరిదే..



ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయ విద్యార్థులను స్వదేశానికి తరలించడం కోసం చేపట్టిన ఆపరేషన్ గంగలో శివానీ కార్ల, మహాశ్వేత చక్రవర్తి అనే ఇద్దరు మహిళా పైలట్లు కీలక పాత్ర పోషించారు. ఉత్కంఠభరితమైన వాతావరణంలో, గంటల తరబడి విమానాలను నడిపి, విద్యార్థులను సురక్షితంగా సొంత గూటికి చేర్చిన ఆ సాహస నారీమణులు మనోగతాలివి!

అది నా బాధ్యత - శివానీ కార్ల

తమ్ముడి పెళ్లి వేడుకలో శివానీ కుటుంబం మునిగి ఉంది. సరిగ్గా ఆ సమయంలోనే ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయ విద్యార్థులను స్వదేశానికి చేర్చే అవకాశం శివానీ తలుపు తట్టింది. ఆపరేషన్ గంగలో భాగంగా భారతీయ విద్యార్థులను ఖాళీ చేయించడంలో మీరు భాగస్వాములవుతారా? అంటూ ఫోన్‌లో వినిపించిన ప్రశ్నకు శివానీ మరో ఆలోచన లేకుండా ఓకే చెప్పేసింది. ఆ మరుసటి రోజే ఢిల్లీకి చెందిన శివానీ, ఆమె బృందం కలిసి, 249 మంది భారతీయ విద్యార్థులను స్వదేశానికి చేర్చింది. ఈ విద్యార్థులు ఉక్రెయిన్ నుంచి రొమేనియా, హంగరీలకు శరణార్థులుగా తరలి వెళ్లారు. ఆ అనుభవం గురించి ప్రస్తావిస్తూ.. "మేం మా గమ్యం చేరుకునేటప్పటికి విద్యార్థులు మా కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. మమ్మల్ని చూసిన వెంటనే భయం నిండిన వాళ్ల వదనాల్లో చిరునవ్వులు విరిశాయి. వాళ్లను భారతదేశానికి చేర్చడం మా బాధ్యత. బుడాపెస్ట్, రొమేనియాల నుంచి మేం 249 మంది విద్యార్థులను ఖాళీ చేయించాం. తిరిగి ఢిల్లీకి చేరుకున్న తర్వాత, ఆ విద్యార్థుల కుటుంబాలు మాకు స్వాగతం పలికాయి. వాళ్లందరూ చప్పట్లు కొడుతూ అభినందించడం నాకెంతో గర్వంగా అనిపించింది.

సాధారణంగా ఇలాంటి సమయాల్లో ప్రయాణమంటే తల్లితండ్రులు భయపడతారు. కానీ మా తల్లితండ్రులు ఇందుకు పూర్తి భిన్నం. నన్ను ఆపడానికి బదులుగా వాళు.... " భారతీయులను స్వదేశానికి చేర్చడం ఒక్కటే నీ బాధ్యత కాదు, ఎన్నో కుటుంబాలను తిరిగి కలుపుతున్న బాధ్యత కూడా నీ మీద ఉంది. నీ గురించి మేమెంతో గర్వపడుతున్నాం. సురక్షితంగా తిరిగి రా! అంటూ నా తమ్ముడు, తల్లితండ్రులు నన్ను సాగనంపారు. తిరిగొచ్చిన తర్వాత అమ్మ నన్ను గుండెలకు హత్తుకుని, భావోద్వేగానికి లోనైంది. కొవిడ్ సమయంలో కూడా నేను ఇవాక్యుయేషన్ , రెస్క్యూ ఫ్లయిట్లు నడిపాను. అయినా అమ్మ ఎప్పుడూ ఇలా ప్రవర్తించలేదు. యుద్ధ వాతావరణం అమ్మను భయపెట్టి ఉండవచ్చు. యుద్ధం ముగిసేలోగా నేను మరెన్నో రెస్క్యూ ఫ్లయిట్లను నడపవలసి రావచ్చు. అయినా.. ఎప్పుడు పిలుపు వచ్చినా, వెళ్లడానికి నేను సిద్ధంగా ఉన్నా" అంటూ చెప్పుకొచ్చింది శివానీ.



వాళ్లే నిజమైన హీరోలు - మహాశ్వేతా చక్రవర్తి

కోల్‌కతాకు చెందిన 24 ఏళ్ల మహాశ్వేతా చక్రవర్తి పోలాండ్, హంగేరీ సరిహద్దులకు చేరుకున్న 800 మంది భారతీయ విద్యార్థులను విమానంలో సురక్షితంగా స్వదేశానికి చేరవేసింది. ఆపరేషన్ గంగ పిలుపును గుర్తు చేసుకుంటూ... "రెస్క్యూ మిషన్ కోసం నేను ఎంపికయ్యాననే కబురు అర్ధరాత్రి అందింది. ఆ వెంటనే కేవలం రెండు గంటల్లోనే అవసరమైన వస్తువులను సర్దేసుకుని ఇస్తాంబుల్ చేరుకున్నాను. పోలాండ్ నుంచి రెండున్నర గంటల ప్రయాణ దూరంలో ఉన్న ఆ ప్రదేశానికి చేరుకుని, రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించమని నాకు ఆదేశాలందాయి" అని చెప్పుకొచ్చింది చక్రవర్తి. ఫిబ్రవరి 27 నుంచి మార్చి 7 మధ్య, పోలాండ్ నుంచి నాలుగు సార్లు, హంగరీ నుంచి రెండు సార్లు... ఇలా మొత్తం 6 ఇవాక్యుయేషన్ ఫ్లయిట్లను నడిపిందీమె. ఆ అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ.... "అది జీవితమంతా గుర్తుండిపోయే అనుభవం. టీనేజీలో ఉన్న ఆ విద్యార్థులు జబ్బు పడి ఉన్నారు. భయకంపితులై ఉన్నారు. వాళ్ల భయానక అనుభవాల గురించి కథలు కథలుగా చెపుతూ ఉన్నారు. మేం వాళ్లకు ఆహారం, పానీయాలను అందించాం. అయినా వాళ్లు నీళ్లు తాగడానికి కూడా ఇష్టపడడం లేదు. వీలైనంత త్వరగా ఇళ్లకు చేరుకోవాలనే ఆరాటంలో ఉన్నారు. వాళ్ల పోరాటపటిమకు నేను సెల్యూట్ చేస్తున్నాను. వాళ్లను ఇళ్లకు చేర్చడంలో నా వంతు పాత్ర పోషించడం నాకెంతో గర్వంగా ఉంది. నిజానికి ఉక్రెయిన్‌లో ఇరుక్కుపోయిన విద్యార్థులే నిజమైన హీరోలు. వాళ్లు యుద్ధంతో దెబ్బతిన్న దేశం నుంచి, ఆకలిదప్పులతో, ప్రాణభయం తో, విపరీతమైన వాతావరణం తో, కెరీర్ గురించిన ఆందోళనలతో పోరాడి బయపడ్డారు" అంటూ రెస్క్యూ మిషన్‌లో పాల్గొన్న మహిళా పైలట్‌గా తన అనుభవాన్ని వివరించింది మహాశ్వేత.



# మినప్పప్పు కచోరీ



కావలసినవి: మైదా - ఒక కప్పు, గోధుమపిండి - ఒక కప్పు, బేకింగ్ పౌడర్ - అర టీస్పూన్, ఉప్పు - తగినంత, నెయ్యి - మూడు టేబుల్‌స్పూన్లు, మినప్పప్పు - అరకప్పు, అల్లం ముక్క - చిన్నది, పచ్చిమిర్చి - రెండు, జీలకర్ర - అర టీస్పూన్, పసుపు - చిటికెడు, కారం - అర టీస్పూన్, ధనియాల పొడి - అర టీస్పూన్, సోంపు పొడి - అర టీస్పూన్, ఇంగువ - చిటికెడు, నూనె - సరిపడా.


తయారీ విధానం: మినప్పప్పును మూడు నాలుగు గంటలపాటు నానబెట్టుకోవాలి. తరువాత మిక్సీలో వేసి మెత్తటి పేస్టులా పట్టుకోవాలి. ఒక పాత్రలో మైదా, గోధుమపిండి తీసుకుని అందులో బేకింగ్ పౌడర్, కొద్దిగా ఉప్పు, నెయ్యి, కొద్దిగా నూనె వేసి కలియబెట్టుకోవాలి. తరువాత కొద్దిగా నీళ్లు పోసి మెత్తటి మిశ్రమంలా అయ్యేలా కలుపుకొని పలుచటి వస్త్రం కప్పి పక్కన పెట్టాలి. ఇప్పుడు స్టవ్‌పై పాన్ పెట్టి నెయ్యి వేయాలి. నెయ్యి కాస్త వేడి అయ్యాక జీలకర్ర వేసి వేగించాలి. తరువాత అల్లం, పచ్చిమిర్చి వేయాలి. కాసేపు వేగిన తరువాత పసుపు, కారం, ధనియాల పొడి, సోంపు, ఇంగువ వేసుకోవాలి. తరువాత మినప్పప్పు పేస్టు వేసి కలుపుకోవాలి. తగినంత ఉప్పు వేసుకోవాలి. స్టవ్‌పై నుంచి దింపుకొని చల్లారనివ్వాలి. ఈ మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుంటూ చిన్నసైజు బాల్స్ చేసుకోవాలి. ఇప్పుడు మెత్తగా కలిపిపెట్టుకున్న పిండిని కొద్ది కొద్దిగా తీసుకుంటూ చిన్న సైజు పూరీలా ఒత్తుకోవాలి. తరువాత మధ్యలో మినప్పప్పు మిశ్రమం బాల్‌ను పెట్టాలి. చివరలు దగ్గరకు ఒత్తి మళ్లీ చేత్తో కచోరీలా ఒత్తుకోవాలి. పాన్‌లో నూనె పోసి కచోరీలు వేయించుకోవాలి.

## మష్రూమ్ డక్సెల్లీస్

కావలసినవి: పుట్టగొడుగులు(మష్రూమ్) - 600గ్రా, చీజ్ - 200గ్రా, క్యాప్సికం - 200గ్రా, నూనె - అర లీటరు, మైదా - 100గ్రా, కోడిగుడ్లు - రెండు, బ్రెడ్ క్రంబ్స్ - 200గ్రా, ఉప్పు - తగినంత, తెల్లమిరియాలు - 10గ్రా. తయారీ విధానం: ముందుగా మష్రూమ్‌లను శుభ్రంగా కడగాలి. తరువాత తరిగిన చీజ్, క్యాప్సికం ముక్కలను మష్రూమ్స్‌లో కూరాలి.ఒక బౌల్‌లో కోడిగుడ్లు పగలకొట్టి, మైదా, తెల్ల మిరియాల పొడి, తగినంత ఉప్పు వేసి బాగా కలపాలి. మష్రూమ్‌లను ఈ మిశ్రమంలో ముంచి, బ్రెడ్‌క్రంబ్స్‌ను అద్దుకోవాలి. స్టవ్‌పై కడాయి పెట్టి నూనె పోసి వేడి అయ్యాక మష్రూమ్‌లను వేసి వేయించాలి. వీటిని టొమాటో సాస్‌తో సర్వ్ చేసుకోవాలి.

# ఆయుష్

## ఆరోగ్యం 'అలవాటు'గా!



జీవనశైలిని బట్టే ఆరోగ్యం ఉంటుంది. చక్కని ఆరోగ్యం కోసం.. అలవరచుకోవాల్సిన కొన్ని అలవాట్లు! తెల్లారుజామునే నిద్రలేచాక గోరువెచ్చని నీళు తాగాలి. లేదా గోరువెచ్చని నీటిలో నిమ్మరసం వేసుకుని తాగాలి. ఇలాచేస్తే మీ ఒంట్లో తాజాదనం వస్తుంది. ఆ తర్వాత వాకింగ్ లేదా యోగా చేయాలి. ఇలా చేయడం వల్ల శరీరంలోని విషపదార్థాలు తొలగిపోతాయి. రన్నింగ్ చేయటం వల్ల మరింత చురుకుగా, దృఢంగా తయారవుతారు. బరువు తగ్గుతారు. ఫిట్‌గా తయారవుతారు. రోగ నిరోధకశక్తి పెరుగుతుంది. కచ్చితమైన ఆహారవేళలు పాటించాలి. కార్బొహైడ్రేట్స్ తగ్గించి పండ్లు, తాజా కూరగాయలతో చేసిన ఆహారం తినాలి. బరువు తగ్గాలని పొట్టను అదే పనిగా ఖాళీగా ఉంచద్దు. లోపల గ్యాస్ ఫామ్ అవుతుంది. మితిమీరిన తిండి ఎంత నష్టమో.. తినకపోవడమూ అంతే నష్టాన్ని చేకూర్చుతుంది. దప్పిక అయినా లేకున్నా నీళ్లను బాగా తాగాలి. ఇంట్లోవారితో రోజు కనీసం గంటపాటు సమయం గడపాలి. సాధ్యమైనంత వరకూ కామిక్ పుస్తకాలు, వీడియోలతో పాటు నవ్వించే స్నేహితులతోనూ కబుర్లు చెప్పుకోవాలి. నవ్వుకుంటే.. ఒత్తిడి తగ్గుతుంది. రాత్రి పదిలోపలే నిద్రపోవాలి, కనీసం ఏడుగంటల నిద్ర ఉండాల్సిందే. సరైన నిద్ర మంచి ఆరోగ్యాన్నిస్తుంది. రోజంతా తాజాగా ఉంచుతుంది. శరీరానికి నిద్రే అద్భుతమైన రీచార్జ్!

## ఆరోగ్య సమస్యల రూపంలో కేన్సర్స్!

నిరక్షరాస్యత, గ్రామీణ నేపథ్యం, ఆర్థిక పరిస్థితులు, అమాయకత్వం ఆరోగ్య సమస్యలను తీవ్రమైన దశకు తీసుకువెళ్లడానికి ప్రధాన కారణం. అలాగే సొంత వైద్యాలు, నొప్పి తగ్గించే మందులు, యాంటీబయాటిక్స్, ఇంటర్నెట్ నాలెడ్జ్‌లతో ఆరోగ్య సమస్యలు తాత్కాలికంగా తగ్గినట్టు అనిపించినా దీర్ఘకాలంలో ఆరోగ్యాన్ని తిరిగి సరిదిద్దలేనంతగా దెబ్బతీస్తాయి. అలాగే వేడి చేసిందనీ, అలసటకు గురయ్యామని, పాత దెబ్బల ప్రభావమనీ కొన్ని ఆరోగ్య సమస్యలకు తమకు తామే సర్దిచెప్పుకునే తత్వం కూడా కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు తీవ్రమయ్యే అవకాశాలను పెంపు చేస్తాయి. కేన్సర్ వ్యాధి నయమయ్యే అవకాశాలు ఆ వ్యాధిని గుర్తించిన దశ, తీవ్రతల మీద ఆధారపడి ఉంటాయి. కాబట్టి ఆరోగ్య సమస్యలను కచ్చితంగా కనిపెట్టి, అందుకు తగిన వైద్యం ఎంచుకోవడం ఎంతో అవసరం.

తలనొప్పి: తలనొప్పికి వేర్వేరు కారణాలు ఉంటాయి. చీకాకు, అలసట, పనుల ఒత్తిడి, ఎండ, కొన్ని రకాల వాసనలు, ఆకలి వంటి కారణాలుతో లేదా మైగ్రేన్ వల్ల తలనొప్పి రావచ్చు. అయితే తరచుగా వేధించే తలనొప్పి కోసం పెయిన్ కిల్లర్స్ మీద ఆధారపడడం సరి కాదు. ఈ మందులు కాలేయం, మూత్రపిండాల మీద ప్రభావం చూపిస్తాయి. మైగ్రేన్ అయితే నిర్దిష్టకాలం పాటు సరైన మందులు వాడుకోవాలి. ఉదయం లేచిన వెంటనే తల భారం, తీవ్రమైన నొప్పి, వేగంగా వచ్చే వాంతులు,




వికారం లాంటి లక్షణాలు బ్రెయిన్ ట్యూమర్లకు సంకేతాలు కావచ్చు.

గొంతు నొప్పి: చల్లని పదార్థాలు, వాతావరణం, కొత్త ప్రదేశం, తాగేనీరు మారడం లాంటి వాటి వల్ల గొంతు బొంగురుపోవడం, నొప్పితో బాధ పడేవారు ఉంటారు. రెండు నుంచి మూడు రోజుల్లో మందులు వాడినా తగ్గకపోతే పరీక్షలు చేయించుకోవడం అవసరం. థైరాయిడ్ కేన్సర్, గొంతు సంబంధిత కేన్సర్, లంగ్ కేన్సర్ లక్షణాలు ఈ విధంగానే ఉంటాయి. దగ్గు, ఆయాసం: సిగరెట్లు తాగేవారిలో పై లక్షణాలు కనిపించడం సహజం అనుకుంటారు. వీరికి లంగ్ కేన్సర్లతో పాటు అనేక రకాల ఇతర కేన్సర్లు వచ్చే ముప్పు ఎక్కువ. గొంతులో నస, ఆగని దగ్గు, కళ్లెలో రక్తం, ఆయాసం, టి.బి, లంగ్ కేన్సర్ లక్షణాలు కావచ్చు. కడుపు ఉబ్బరం, మంట: నిద్రలేమి, క్రమం తప్పిన ఆహారవేళలు, ఒత్తిడి దీనికి ప్రధాన కారణాలు. త్రేన్పులు, ఉబ్బరం, ఆకలి తగ్గడం,వికారం వంటి లక్షణాలు అందర్లో కనిపించేవే! అయితే వీటికి యాంటాసిడ్లు వాడడం వల్ల తాత్కాలిక ఉపశమనం మాత్రమే దక్కుతుంది. అయితే జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలు తరచుగా వేధిస్తూ ఉంటే, ఎండోస్కోపీ, స్కానింగ్ పరీక్షలతో జీర్ణాశయ కేన్సర్, లివర్, పాంక్రియాస్, గాల్ బ్లాడర్ కేన్సర్లు కావని నిర్ధారించుకోవాలి. మూత్రవ్యవస్థలో తేడాలు: మూత్రంలో రక్తం పడడం, ఆగి ఆగి రావడం, మంట వంటివి ఇన్‌ఫెక్షన్స్, కిడ్నీస్టోన్స్ లక్షణాలు కావచ్చు. లక్షణాలు తీవ్రంగా ఉండి, చికిత్సకు లొంగకపోతే యూరినరీ బ్లాడర్ సంబంధిత కేన్సర్ కావచ్చు. 50 ఏళ్లు పైబడిన పురుషుల్లో ప్రోస్టేట్ గ్రంథి సమస్యలు, కేన్సర్ లక్షణాలు ఒకేలా ఉంటాయి. నెలసరి మధ్య రక్తస్రావం, పొట్ట భారంగా ఉండడం, ఆకలి మందగించడం, స్త్రీలు నెలసరి ముందు పిఎమ్‌ఎస్ సమస్యలుగా పొరబడుతూ ఉంటారు. కొన్ని సందర్భాల్లో ఒవేరియన్, యుటిరైన్ కేన్సర్స్ కావచ్చు.

# అంతర్యామి

## సత్కీర్తి పొందాలంటే...





ఏ సంఘటన చూసి మనిషి మనసు ఉత్తేజం పొందుతుందో చెప్పలేం. మనిషి మనసులోని అంతర్గత సంస్కారాల నుంచి అది ఏదో ఒకప్పుడు మేలుకుంటుంది. నిత్య జీవితంలో ఒక సంఘటన ఎప్పుడూ సంఘటనగానే మిగిలిపోతుంది. కానీ, దాన్ని చూసినవారు... దాని నుంచి ఎలాంటి ఉత్తేజం పొందుతారు, ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అనేది వారి సంస్కారం మీద ఆధారపడి ఉంటుంది. తాగుబోతు తండ్రిని చూసి ఒక బిడ్డ తాగుడు నేర్చుకుంటే, మరో బిడ్డ తాగకూడదని నిర్ణయించుకున్నట్టు... ధనరాశుల్ని చూసిన ఒక యువకుడు తీసుకున్న అసాధారణమైన నిర్ణయాన్ని తెలియజెప్పే కథ ఇది. పూర్వం వైశాలి నగరంలో ధననందుడు అనే పెద్ద వ్యాపారి ఉండేవాడు. దేశ విదేశాల్లో వ్యాపారం చేసే కుటుంబం అతనిది. తాతముత్తాతల నుంచి ఒక్కొక్కరూ తరగనంత ధనాన్ని ఆర్జించారు. వారి భవనం పక్కనే విశాలమైన ధనాగారాన్ని కట్టారు. బంగారు, వెండి నాణేలు, వజ్రాలు, మణులు, మాణిక్యాలు, ఆభరణాలతో వందలాది గదుల్ని నింపేశారు. ఆ ధనవంతుడి కుమారుడు మాండవ్యుడు. ఒక్కగానొక్క కొడుకు కావడంతో అతణ్ణి తల్లితండ్రులు అల్లారుముద్దుగా పెంచారు. మాండవ్యుడు పెరిగి పెద్దవాడై, వ్యాపారంతో పాటు సర్వవిద్యలూ నేర్చాడు. ఒక రోజు ధననందుడికి హటాత్తుగా జబ్బుచేసి, మరణించాడు. అతనికి ఘనంగా ఉత్తరక్రియలు జరిపించారు. మరునాడు మాండవ్యుణ్ణి అతని తల్లి ధనాగారాలకు తీసుకువెళ్ళింది. ఒక్కొక్క గదినీ తెరిచి చూపిస్తూ- "నాయనా! ఇవి మీ ముత్తాతగారు కూడబెట్టిన ధనం ఉన్న గదులు. ఇవి మీ తాతగారు కూడబెట్టినవి. ఇవి మీ నాన్నగారివి. నీవు కూడా నీ పూర్వీకుల మాదిరిగా వ్యాపారాలు చేయాలి. ధనరాశులతో గదులను నింపాలి. మన వంశ వారసత్వాన్ని కాపాడాలి. వారిని మించిన కీర్తిని ఆర్జించాలి" అని చెప్పి, వ్యాపార భవనంలోకి తీసుకుపోయింది. మాండవ్యుడికి అతని తండ్రి కూర్చొనే ఆసనాన్ని చూపించింది. మాండవ్యుడు వెళ్ళి ఆ ఆసనం మీద కూర్చున్నాడు. ధనాగారాన్ని చూసినప్పటి నుంచీ అతనికి పలు పలు రకాల ఆలోచనలు రాసాగాయి. కొంత సేపటికి ఒక గణాంకకుడు వచ్చి, మాండవ్యుడి ముందు ఒక పట్టీ ఉంచాడు. తరతరాలుగా వారి వంశంవారు ఎవరెవరు ఎన్నెన్ని ఆభరణాలు, బంగారు నాణేలు, ఏఏ సంపదలు ఎంతెత నిలువ చేసిందీ ఆ పట్టీలో వివరాలు రాసి ఉన్నాయి. రింత కల్లోలమైపోయింది. ఆలోచనల అలజడి తగ్గాక మనసు తేరుకొని తేటపడింది. అతను ఇలా ఆలోచించాడు"మా తాత ముత్తాతలు, మా తండ్రిగారు ఇంత సంపదలు పోగు చేశారు. ఇప్పుడు ఈ గదుల్లో వారు కూడబెట్టిన సంపదలు ఉన్నాయి. కానీ వారెవరూ ఇప్పుడు లేరు. ఇన్ని సంవత్సరాలుగా ఈ ధనాన్ని మా కుటుంబం వినియోగించుకున్నదీ లేదు. పోయినవారు వారి వెంట చిల్లిగవ్వయినా పట్టుకుపోయిందీ లేదు. పోనీ, ఇంత ధనాన్ని కూడబెట్టినందుకు వారికేమైనా కీర్తి ప్రతిష్టలు లభించాయా? అంటే అవీ లేవు. సత్కీర్తిని అందించలేని ఈ సంపదలు దేనికి? ఇలా దాచిపెట్టిన ధనం వల్ల ఎవరికైనా ఒరిగేది ఏమిటి? నేను నా పూర్వీకుల మార్గంలో నడవలేను. జ్ఞానమార్గంలో శీలవంతంగా జీవించి, సత్కీర్తిని పొందాలంటే ఈ ధనాన్ని ఈ చెర నుంచీ విడిపించాలి. పదిమందికీ ఉపయోగపడేలా చెయ్యాలి. దానం చెయ్యాలి" అని నిర్ణయించుకున్నాడు. తన అభిప్రాయాన్ని తల్లికి చెప్పాడు. మరునాడు చాటింపు వేయించాడు. వచ్చిన వారందరికీ దానాలు చేశాడు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
గురువారం.03.04.2025

# సచివాలయాల కుదింపు!




గుంటూరు :పలనాడు జ్యోతి: గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థలో సమూల మార్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ నూతన మార్గదర్శకాల మేరకు అధికారులు నిర్వహించిన కసరత్తులో సచివాలయాల సంఖ్యను భారీగా కుదించాలని ప్రతిపాదించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో రేషనలైజేషన్ పేరుతో జిల్లాలోని సచివాలయాలను సగానికి సగం తగ్గించాలని ప్రణాళిక రూపొందించారు. గుంటూరు నగర పాలకసంస్థ పరిధిలో 206 వార్డు సచివాలయాలుండగా వీటిని 106కు కుదిస్తూ అధికారులు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు. ఏయే వార్డులు, ఏయే ప్రాంతాలు ఫలనా సచివాలయం పరిధిలో ఉంచాలో నిర్ధారిస్తూ మ్యాపింగ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో ఒక్కో సచివాలయంలో 9 మంది ఉద్యోగులు ఉండేలా చూడాలని, మిగతా వారిని ఆయా శాఖల కార్యాలయాల్లో సర్దుబాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. జిల్లాలోని ఇతర పట్టణాలు, మండల కేంద్రాల్లో కూడా సచివాలయల సంఖ్యను దాదాపు 30 శాతం వరకు తగ్గించనున్నారు. ప్రధానంగా గుంటూరుతో పాటు అన్ని మునిసిపాలిటీల్లో దాదాపు 40 నుంచి 50 శాతం వరకు తగ్గనున్నాయి. రెవెన్యూ గ్రామానికి ఒకటి యథాతథంగా కొనసాగుతుంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 1334 గ్రామ, వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిల్లో నాలుగేళ్ల క్రితం దాదాపు 14 వేల మంది ఉద్యోగులు నియమితులయ్యారు. వీరిలో దాదాపు నాలుగు వేల మంది వేర్వేరు ఉద్యోగాలకు వెళ్లిపోయారు. మరికొంత మంది దీర్ఘకాలిక సెలవుల్లో ఉన్నారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయాల వ్యవస్థ ద్వారా పాలనా యంత్రాంగం ప్రజలకు బాగా చేరువైంది. గ్రామ సచివాయాల్లో 11 మంది, పట్టణ ప్రాంతాల్లో 10 మంది ఉద్యోగులను 2019లో నియమించారు. మొత్తం 35 శాఖల పరిధిలో 540 రకాల సేవలు అందిస్తున్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సచివాలయాల వ్యవస్థపై సమీక్ష చేసి పట్టణాలు, నగర ప్రాంతాల్లో 8 వేల మందికి ఒక సచివాలయం ఉండాలని, పెద్ద గ్రామాల్లో 5000 మందికి ఒక సచివాలయం ఉరడాలని ప్రతిపాదించారు. ప్రతి పంచాయతీలో సగటున ఒక సచివాలయం కొనసాగిస్తారు. మొత్తం ఎ, బి, సి కేటగిరిలో విభజించనున్నారు. ప్రతి సచివాలయంలో 9 మంది మంది ఉండేలా నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఎంత మంది ఉద్యోగులను సచివాలయాల్లో కొనసాగిస్తారు? ఎంత మందిని ఇతర శాఖల్లో సర్దుబాటు చేస్తారన్న అంశంపై ఉత్కంఠ నెలకొంది. ఇంజినీరింగ్ అసిస్టెంట్లుగా పనిచేసే వారికి కనీసం జూనియర్ ఇంజనీర్ స్థాయి హోదా ఇచ్చి వివిధ శాఖలలో ఖాళీగాఉన్న పోస్టులలో నియమించి జెఈ లేదా ఎఈ స్కేలు వర్తింప చేయాలని బీటెక్, బిఈ, ఎంటెక్ అర్హత కలిగిన వారు కోరుతున్నారు. అయితే మునిసిపాలిటీల పరిధిలో పనిచేసే శానిటరీ అసిస్టెంట్‌లు తమకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా నియమించాలని కోరుతున్నారు. ఇలా వారి విదార్హత ఆధారంగా ఆయా శాఖల్లో నియమించాలని కోరుతున్నారు. అంతేగాక ప్రస్తుతం ఖాళీల భర్తి కూడా చేపట్టలేదు. ఈనేపథ్యంలో ప్రభుత్వం చేసే మార్పుల వల్ల తమకు మేలు జరుగుతుందాఇబ్బందులు వస్తాయా అన్న సందేహాలు ఉద్యోగుల్లో ఏర్పడ్డాయి. గత మూడేళ్లుగా సచివాలయాల్లో ఏర్పడిన ఖాళీలను ప్రభుత్వం భర్తీ చేయడం లేదు. 11 మంది ఉండాల్సిన సచివాయాల్లో ఐదారుగురు పనిచేస్తున్నారు. దీంతో మిగతా వారిపై పనిభారం పెరిగింది. పట్టణ ప్రాంతాల్లో 10 మంది ఉండాల్సిన సచివాలయాలో ఆరేడు మంది ఉన్నారు. అదనపు విదార్హతలున్న వారు ఉన్నత చదువులు, పోటీ పరీక్షల కోసం ఇప్పటికే ఉద్యోగం వదులుకుని వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో ఖాళీలను భర్తీ చేయకుండా ఉన్న వాటిల్లోనే మార్పులు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇందులో భాగంగా రేషనలైజేషన్ ద్వారా మల్టీపర్పస్ ఫంక్షనరీస్, టెక్నికల్ ఫంక్షనరీస్‌గా వీరిని విభజించాలనేది ప్రతిపాదన చేశారని తెలిసింది. మల్టీపర్పస్ ఫంక్షనరీస్ విభాగంలోకి విలేజ్ సెక్రటేరియట్ పరిధిలోని పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, గ్రామ మహిళా పోలీస్ వస్తారు. అలాగే వార్డు సెక్రటేరియట్‌లో వార్డు అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, వార్డు ఎడ్యుకేషన్ అండ్ డాటా ప్రాసెసింగ్ సెక్రటరీ, వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి వస్తారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలోకి గ్రామ సచివాలయం పరిధిలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, ఎఎన్ఎం, సర్వే అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ సెక్రటరీ, వెటర్నరీ సెక్రటరీ, ఎనర్జీ అసిస్టెంట్ ఉంటారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలో వార్డు సచివాలయంలో వార్డు రెవెన్యూ సెక్రటరీ, వార్డు హెల్త్ సెక్రటరీ, వార్డు ప్లానింగ్ సెక్రటరీ, వార్డు ఎమినిటీస్ సెక్రటరీ, వార్డ్ శానిటేషన్ సెక్రటరీ, వార్డు ఎనర్జీ సెక్రటరీ వస్తారు. ఈవిధంగా జనాభా ప్రాతిపదికన కూడా మార్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# ఈనెల 5వ తేదీన బింగినపల్లిలో మెగా మెడికల్ ఉచిత వైద్య శిబిరం.

## టిడిపి సీనియర్ నాయకుడు పులి వీరప్రసాద్ యాదవ్.



సింగరాయకొండ. (పలనాడు జ్యోతి) ఏప్రిల్ 2 ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం బింగినపల్లి గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న శివాలయం ప్రక్కన విష్ణాలయం ప్రాంగణంలో ఈనెల ఐదవ తేదీన ఉచిత మెగా మెడికల్ వైద్య శిబిరం నిర్వహించబోతున్నట్లు బుధవారం నాడు ప్రకాశం జిల్లా కొండపి వ్యవసాయ శాఖ మార్కెటింగ్ యాడ్ మాజీ వైస్ చైర్మన్ టిడిపి సీనియర్ నాయకుడు పులి వీరప్రసాద్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బింగినపల్లి గ్రామంలో ఈనెల 5వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబోతున్నట్లు ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి విజయవాడ హైదరాబాదు గుంటూరు జిల్లాల నుంచి జిల్లాల వైద్య నిపుణులు ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొనబోతున్నట్లు పులి వీరప్రసాద్ యాదవ్ తెలిపారు అంతేకాకుండా రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మన్ టిడిపి సీనియర్ నాయకుడు డాక్టర్ నూకసాని బాలాజీ యాదవ్ అదేవిధంగా స్థానికుడు వైద్యుడు ఆంకాలజిస్ట్ డాక్టర్ నూకసాని సుబ్బారావు యాదవ్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా వారి ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నట్లు పులి వీరప్రసాద్ యాదవ్ తెలిపారు ఒక్క బింగినపల్లి గ్రామపంచాయతీ ప్రజలే కాకుండా సింగరాయకొండ మండలం పరిధిలోని 10 గ్రామ పంచాయతీలలో ఉండే ప్రజలు ఈనెల 5వ తేదీన బింగినపల్లి గ్రామంలో మెగా వైద్య శిబిరంలో పాల్గొని వారి వారి ఆరోగ్య రీత్యా విషయాలపై సంబంధిత వైద్యులతో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందించే విధంగా అలాగే వైద్యంతో పాటు ఆపరేషన్లు మెడిసిన్ ఉచితముగా పంపిణీ చేయనట్లు పులి వీర ప్రసాద్ యాదవ్ ప్రజలకు తెలియజేస్తున్నారు అదేవిధంగా కనివిని ఎరుగని రీతిలో బింగినపల్లి గ్రామంలో ఈ మెగా మెడికల్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడమే కాకుండా ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు రోగులకు ఉచితంగా భోజన వసతి కూడా కల్పించడం జరుగుతుందని పులి వీరప్రసాద్ యాదవ్ ప్రజలకు తెలియజేస్తున్నారు ఈ మెగా మెడికల్ ఉచిత వైద్య శిబిరం ఈనెల 5వ తేదీన బింగినపల్లి గ్రామంలో నిర్వహించబోయే ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ ఈ వైద్య శిబిరంలో పాల్గొని వారి వారి ఆరోగ్య విషయాలపై సంబంధిత వైద్యులతో మాట్లాడి ఉచితంగా మెడిసిన్ ఆపరేషన్లు ఉచితముగా చేయనున్నట్లు పులి వీర ప్రసాద్ యాదవ్ తెలిపారు ఏది ఏమైనప్పటికీ ఈ మెగా మెడికల్ వైద్య శిబిరానికి వైద్యశాస్త్రానికి పితామహులు చెరకులు అయినటువంటి వైద్యులు ఈ మెగా వైద్య శిబిరంలో సుమారు 11 మంది డాక్టర్లకు పైగానే ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నట్లు టిడిపి సీనియర్ నాయకుడు కొండపి వ్యవసాయ శాఖ మార్కెటింగ్ యాడ్ మాజీ వైస్ చైర్మన్ పులి వీర ప్రసాద్ యాదవ్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు ఈ మెగా ఉచిత మెడికల్ క్యాంపుకు ప్రతి ఒక్కరు ఆహ్వానితులేని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు


# స్మార్ట్ మీటర్ల బిగింపును తిప్పి కొట్టాలి : సిపిఎం నేత శీలం నారాయణరావు

చల్లపల్లి (కృష్ణా) పలనాడు జ్యోతి:: ప్రజలపై భారం వేసేలా స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ప్రభుత్వం సిద్ధపడిందని, స్మార్ట్ మీటర్ల బిగింపును తిప్పి కొట్టాలని సిపిఎం పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శీలం నారాయణరావు ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో బుధవారం పార్టీ నేతలతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆదానితో చేసుకున్న సెకీ విద్యుత్ ఒప్పందం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు పగల కొట్టండి అని పిలుపునిచ్చిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వచ్చిన తర్వాత మాట మార్చారని విమర్శించారు. ప్రతి ఇంటికి స్మార్ట్ మీటర్లు బిగించడానికి నేటి ప్రభుత్వ రంగం సిద్ధం చేయటం దుర్మార్గం అన్నారు. ప్రశ్నించడానికి రాజకీయాలలోకి వచ్చే నన్న పవన్ కళ్యాణ్ నోరు మెదకపోవటం పై ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతికర సెకీ ఒప్పందని రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల విధానం తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. లేని పక్షంలో మరో విద్యుత్ ఉద్యమానికి నాంది పలుకుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# భవన నిర్మాణ వ్యర్థాలు లేకుండా చర్యలు చేపట్టండి

తిరుపతి :పలనాడు జ్యోతి: నగరంలో ఎక్కడా భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్త కుప్పలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్, డి.ఆర్.మహల్ రోడ్డు, హరేరామ హరే కృష్ణ మార్గం, న్యూ బాలాజి కాలనీలోని ట్రాన్స్ఫర్ స్టేషన్, అన్నా క్యాంటీన్ ను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు చోట్ల భవన నిర్మాణ వ్యర్థాలు ఉంటున్నాయని వాటిని వెంటనే శుభ్రం చేయించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో స్వీపింగ్, చెత్త కుప్పల తొలగింపు ప్రతి రోజూ చేయాలని అన్నారు. గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ వద్ద ఏర్పాటు చేసిన చెత్త నిర్వహణ పాయింట్ లాగే అపార్ట్మెంట్ ల వద్ద చేసేలా చూడాలని, ఇస్కాన్ వంటశాల వద్ద తడి చెత్త తో గ్యాస్ ఉత్పత్తి చేస్తున్న విధంగా హెూటల్స్ వారు చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అన్నా క్యాంటీన్ ను శుభ్రంగా ఉంచుకోవాలని, సరైన వేళల్లో ఆహార పదార్థాలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు మహేష్, రమణ, మధుబాబు, ఏసిపి బాలాజి, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# టాప్ తీసేస్తూ ఫొటోకు ఫోజులిచ్చిన పాయల్



పాయల్ రాజ్ పుత్.. ఈ పేరు వింటే చాలు కుర్రకారు గుండెల్లో హీటు పడుతుంది. ఆర్ఎక్స్ 100 చిత్రంతో తెలుగు సినీ ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత కూడా పలు సినిమాల్లో నటించి మెప్పించింది. కానీ అనుకున్న స్థాయిలో హిట్టు కొట్టలేకపోయింది. 2017లో పంజాబీ చిత్రం చన్నా మెరెయాతో సినీ రంగంలో అడుగుపెట్టిన ఈ హాట్ బ్యూటీ సోషల్ మీడియా వేదికల్లో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన సినిమాలకు సంబంధించిన విషయాలతో పాటు తన హాట్ హాట్ ఫొటోలను నెట్టింట పెడుతుంటుంది. తాజాగా ఇన్ స్టా వేదికగా ఓ ఫొటో షేర్ చేసింది. అందులో పాయల్ రాజ్ పుత్.. తన టాప్ ను విప్పేస్తూ ఫొటోకు ఫోజులు ఇచ్చింది. అందులో వైట్ కలర్ నెట్టెడ్ టాప్ ఉండగా.. లోపల బ్రా ఉంది. జీన్స్ విత్ బ్రాలో తన ఎద అందాలను పైకెత్తి మరీ చూపిస్తోందీ క్యూట్ బ్యూటీ. సైడ్ లుక్ లో గట్టిగా నవ్వుతూ తల పైకెత్తి... టాప్ విప్పేస్తూ... అందాలు ఆరబోసింది. ఈ ఫొటో చూసిన అభిమానులు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు. ఫొటో షేర్ చేసిన అరగంట లోపే వేలల్లో లైకులు వందల్లో కామెంట్లు వచ్చాయి. పాయల్ రాజ్ పుత్ కు ఒక్క ఇన్ స్టాలోనే 4.1 మిలియన్ల ఫాలోవర్లు ఉన్నారు. ఇప్పటి వరకు ఈ హాట్ బ్యూటీ 2 వేల 570 పోస్టులను షేర్ చేసింది.

# డబుల్ హ్యాట్రిక్ ఒక్క అడుగు దూరంలో నాని!



దీంతో నాని నిర్మాతగా డబుల్ హ్యాట్రిక్ నమోదు చేయడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. నిర్మాతగా నేచురల్ స్టార్ నాని సక్సెస్ గురించి చెప్పాల్సిన పనిలేదు. వాల్ పోస్టర్ సంస్థ ను స్థాపించినప్పటి నుంచి నేటి వరకూ ఒక్క ఫ్లాప్ కూడా చూడలేదు. తొలిసారి డీఫర్ దోపీడి సినిమాకు నాని నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టాడు. ఆ సినిమాకు సమర్పకుడిగా వ్యవహరించాడు. ఆ సినిమా మంచి విజయం సాధించింది. అటుపై ఐదేళ్ల గ్యాప్ అనంతరం వాల్ పోస్టర్ పై అ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించాడు కంటెంట్ బేస్ట్ చిత్రానికి మంచి పేరొచ్చింది. కమర్షియల్ గా భారీ లాభాలు తీసుకురాలేదని గానీ నిర్మాతగా మాత్రం నానికి ఎనలేని గుర్తింపును తీసుకొచ్చింది. అదే సినిమాతో ప్రశాంత్ వర్మ అనే ట్యాలెంట్ కుర్రాడు బయటకు రాగలిగాడు. అటుపై హిట్ ది ఫస్ట్ కేసు అంటే బ్లాక్ బస్టర్ అందుకు న్నాడు. వాల్ పోస్టర్ సంస్థకు ఈ సినిమా మంచి లాభాలు తెచ్చి పెట్టింది. దీంతో ఆ ఫ్రాంచైజీని కొనసాగించి ఓ బ్రాండ్ లా మార్చేసాడు. మూడేళ్ల క్రితం రిలీజ్ అయిన హిట్ ది సెకెండ్ కేస్ కూడా మంచి విజయం సాధించడంతో భారీ లాభా లొచ్చాయి. ఇటీవల రిలీజ్ అయిన కోర్టు కూడా భారీ విజయం సాధించింది. వాల్ పోస్టర్ సంస్థలో ఇదే భారీ వసూళ్లు సాధించిన తొలి చిత్రంగా రికార్డు కూడా సృష్టించింది. ప్రస్తుతం నాని హిట్ థర్డ్ కేసు లో హీరోగా నటిస్తూనే నిర్మాతగానూ పని చేస్తున్నాడు. దీంతో నాని నిర్మాతగా డబుల్ హ్యాట్రిక్ నమోదు చేయడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. హిట్ ది థర్డ్ కేస్ కూడా విజయం సాధిస్తే నిర్మాతగా నాని ఖాతాలో డబుల్ హ్యాట్రిక్ నమోదవుతుంది. హీరోగా సక్సెస్ ఫుల్ కెరీర్ ని చూస్తోన్న నాని ఖాతాలో ఇదో కొత్త రికార్డు అవుతుంది. మీడియం రేంజ్ హీరోల్లో ఇలాంటి అటెంప్ట్ లు ఎవరూ చేయలేదు. స్టార్ హీరోల్లో కూడా ఇలా సక్సెస్ అయింది ఎవరూ లేరు. ఆ రకంగా నేచురల్ స్టార్ ఈ సినిమాల మధ్యలోనే మీట్ క్యూట్ సిరీస్ ను కూడా నిర్మించాడు. అయితే అది ఓటీటీ రిలీజ్ గానే పరిగణించాలి.

# సగం వయసు హీరోయిన్‌తో.. భుజం తడుముకున్న హీరో!



సికందర్ స్టార్లు సల్మాన్- రష్మిక జంట మధ్య వయసు తేడా గురించి చాలా చర్చ సాగుతోంది. సికందర్ స్టార్లు సల్మాన్- రష్మిక జంట మధ్య వయసు తేడా గురించి చాలా చర్చ సాగుతోంది. సల్మాన్ వయసు 59 సంవత్సరాలు.. రష్మిక వయసు 28 సంవత్సరాలు.. సగం కంటే ఎక్కువ వయసు తేడా ఉంది. పరిశ్రమలో ప్రస్తుతం ఇది చర్చనీయాంశమైంది. అయితే దీనిని విశ్వనటుడు కమల్ హాసన్ తోసి పుచ్చారు. హీరోయిన్‌కి ఎటువంటి సమస్య లేకపోతే.. హీరోయిన్ తల్లి లేదా తండ్రికి ఎటువంటి సమస్య లేకపోతే, మీకు ఏంటి సమస్య? ఆమె (రష్మిక) వివాహం చేసుకుని ఒక కుమార్తెను కన్నప్పుడు, ఆమె పెద్ద స్టార్ అయినప్పుడు, మేము కూడా (కలిసి) పని చేస్తాము. మేము తప్పనిసరిగా ఆమె తల్లి అనుమతి పొందుతాము.. అని అన్నారు. 60లు 70లలో ఉన్న మన సూపర్‌స్టార్‌లను రెగ్యులర్‌గా అడిగే ప్రశ్న కమల్ హాసన్ కి ఎదురైంది. కమల్ హాసన్ ని చాలా కాలం క్రితమే జాతీయ మీడియా వయసు వ్యత్యాసం గురించి ప్రశ్నించింది. నిజానికి 50 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న నటులు దక్షిణాది సినిమాల్లో హీరోగా కొనసాగుతున్నారా? అని ప్రశ్నించగా, హాలీవుడ్ స్టార్ల వయసు గురించి ప్రస్తావించారు. క్లింట్ ఈస్ట్‌వుడ్, చార్లెస్ బ్రాన్సన్, క్యారీ గ్రాంట్, అమితాబ్ బచ్చన్ లను ఉదాహరణలుగా చూపించారు. నిజానికి దిలీప్ (కుమార్) సాబ్ తన 40ల మధ్యలో ఉన్నప్పుడు రామ్ ఔర్ శ్యామ్ పాత్రను పోషించారు. కాబట్టి మనం ప్రయాణించగలిగినంత వరకు వెళ్లాలి! అని కమల్ హాసన్ అన్నారు. నేను చేయగలిగేది 50లలో ఉన్నప్పుడు కాలేజ్ విద్యార్థి పాత్రను పోషించనని అన్నారు. ఒక్క అడుగు దూరంలో నాని! సగం వయసున్న హీరోయిన్లతో ప్రేమలో పడితే ఎలా? అని ప్రశ్నించగా, నిజ జీవితంలోను నేను ఇలా చేయగలను. అది అంత కష్టం కాదు. కళ జీవితాన్ని అనుకరిస్తుంటే అది చాలా సాధ్యమే. ఒనాసిస్ (నటుడు) తన వయసులో సగం ఉన్న అమ్మాయిని వివాహం చేసుకోలేదా? అని ప్రశ్నించారు. తనకు 60 వచ్చినా తన పాత్రలు వయసుకు తగ్గట్టే తీర్చిదిద్దారని తెలిపారు. చాలా చిన్నవాడిగా నటించడం లేదని, చిన్న వయసు నటీమణులతో నటించడానికి అభ్యంతరం లేదని అన్నారు.






# ఎద సోకులతో కాక పుట్టిస్తున్న కేతిక

Printed, Published and Owned by Ramisetty srinivasarao, Rajupalem po and MD Guntur district,phone 8555001028,printed at Sri Kanaka Bhargav Off-Set Printters, Main Road, Anjaneya Colony, Reddypalem, Guntur-522009 {A.P)